


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 07 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 140 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఫైనల్‌కి చేరిన నీరజ్ చోప్రా

అంచనాలను నిజం చేస్తూ... అభిమానుల ఆశలను నిలబెడుతూ... భారత్కు మరో స్వర్ణాన్ని అందించేందుకు... భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్లో అడుగుపెట్టాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో తుది పోరుకు అర్హత సాధించాడు. విశ్వ క్రీడల్లో క్వాలిఫికేషన్ రౌండ్లో

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

- పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు
- తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు
- ప్రతినిధులతో అధికారుల ఒప్పందం



హైదరాబాద్,ఆగస్ట్6( అక్షరంన్యూస్)

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై

➤ మిగతా 2వ పేజిలో..



# తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్6 (అక్షరంన్యూస్)

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల

➤ మిగతా 2వ పేజిలో..



# సాగర్, శ్రీశైలంలకు భారీగా వరద

### గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జునసాగర్,ఆగస్ట్6(అక్షరంన్యూస్)

ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా నదికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 585.40 అడుగులకు చేరుకుంది. మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 298.58 టీఎంసీలుగా ఉంది. జలాశయానికి 3,54,831

➤ మిగతా 2వ పేజిలో..

# ముగ్గురు తేజో మూర్తులు !

- తెలంగాణ విముక్తికి చేయూత
- జయశంకర్, సుష్మా స్వరాజ్, గద్దర్‌ల విడదీయలేని పాత్ర







హైదరాబాద్,అగస్ట్6( అక్షరంన్యూస్)

ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్థంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గురికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాంతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక..తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్దనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్దనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి.

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

### ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్



హైదరాబాద్,ఆగస్ట్6అక్షరంన్యూస్)

: తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు.

ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంప÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్6( అక్షరంన్యూస్)

గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు

➤ మిగతా 2వ పేజిలో..

# ముగ్గురు తేజో మూర్తులు !

➢ మొదటి పేజి తరువాయి

.కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమ సూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని.. దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉద్యమసూరీడు. మనతో ఉంటూనే.. మనకు అందనంత దూరంలో కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు.పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్దాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది. కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలలు గన్న భావుకుడు. ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ ఆయన్ని వెర్రిగా అభిమానించారు. విప్లకారుడే అయినా...ప్రజలంతా బాగుపడాలన్న సమవర్తి ఆయన. ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది. ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒకరితో పంచుకునే స్వభావం ఆయనది. పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ, గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనుల కోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా గతేడాది మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్దనౌక తుదిపోరాటం చేయకుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీ గొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి నిరతంరం

పోరాడిన యోధుడు ఆయన. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన గద్దర్ అనన్య సామాన్యుడు. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవిడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తన సహజసిద్ద పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను,పోరాట పటిమను మేల్కొలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాటలేని కార్యక్రమం ఉండేది కాదు. అంతలా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు.తెలంగాణ ఏర్పడ్డాక కూడా దగా పడ్డదని, దొరల చేతుల్లో బందీ అయ్యిందని ఆవేదన చెందుతూనే కన్నుమూశారు.

# ఫైనల్‌కి చేరిన నీరజ్ చోప్రా

➢ మొదటి పేజి తరువాయి

84 మీటర్ల దూరం ఈటె విసిరిన వారు ఆటోమెటిగ్గా ఫైనల్కు చేరుతారు. ఈ క్రమంలో నీరజ్ చోప్రా 84 మీటర్లకు దూరం ఈటెను విసిరి... ఫైనల్కు అర్హత సాధించాడు. ఇక ఫైనల్లో మరోసారి తన కెరీర్ బెస్ట్ను నమోదు చేసి మరో స్వర్ణాన్ని భారత్కు అందించాలని నీరజ్ గట్టి పట్టుదలతో ఉన్నాడు. తొలి త్రోలోనే 89.34 మీటర్లు ఈటెను విసిరిన నీరజ్ చోప్రా సునాయసంగా ఫైనల్లో అడుగుపెట్టాడు. ఇక ఫైనల్లోనూ ఇదే త్రో మరోసారి రిపీట్ అయితే నీరజ్ చోప్రా రెండో స్వర్ణంతో మెరవడం ఖాయం. భారత్ నుంచి బరిలోకి దిగిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా క్వాలిఫికేషన్ రౌండ్లో నిరాశపరిచాడు. తొలి ప్రయత్నంలోనే 80.73 మీటర్ల దూరం ఈటెను విసిరిన జెనా... రెండో ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. మూడోసారి 80.21 మీటర్ల దూరం ఈటె విసిరాడు. ఇప్పుడు జెనా ఫైనల్కు చేరడం వేరే అథ్లెట్ల అర్హతపై ఆధారపడి ఉంది.

## జిఎస్టీతో చేనేతకు ఉరి !

హైదరాబాద్,ఆగస్ట్6 (అక్షరంన్యూస్)

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు,కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశం. అలాగే, చేనేత ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి, 'ఇండియా హ్యాండ్లూమ్ ముద్ర' 2015లో ఈ రోజున ప్రవేశపెట్టబడింది. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. జాతీయ చేనేత దినోత్సవం సవాళ్లను ఎదుర్కొనే చేనేత నేత కార్మికులకు మద్దతు ఇవ్వడానికి పౌరులందరినీ కలిసి పనిచేయాలని ప్రోత్సహిస్తుంది. 1905లో కలకత్తాలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే చారిత్రాత్మక పిలుపుని కూడా జాతీయ చేనేత దినోత్సవం గుర్తు చేస్తుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు.ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తుంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యత ఇవ్వలేదు.అందుకే చేనేత పరిశ్రమ కుళ్లిపోయే స్థితికి చేరుకుంది. భారతదేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యత, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. 70శాతం భారతీయ మహిళలు నేత కార్మికులుగా తమ సేవలను అందిస్తున్నారు; కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. జాతీయచేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జిఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ చర్చించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జిఎస్టీ అనే పీడనుంచి ప్రజలను బయట పడేసేందుకు ఎన్‌డిఎ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయం లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తఓణం కౌన్సిల్ సమావేశానికి డిమాండ్ చేయాలి. ఇకపోతే మరో వాత చేనేతపై పడుతోంది. చేనేతపై జీఎస్టీ అనాలోచిత నిర్ణయంగానే చెప్పాలి. చేనేతను ప్రోత్సహించా ల్సిన సమయంలో జిఎస్టీ వేయడం వల్ల కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందని వారు మండిపడ్డారు. టెక్స్‌టైల్, చేనేత రంగాలపై కేంద్రం నిరాసక్తత చూపుతోందని తప్పుబట్టారు. జౌళి రంగానికి, చేనేత కార్మికులకు బీజేపీ సర్కార్ పైసా సాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ మంత్రిగా కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, టెక్స్‌టైల్‌పై జీఎస్టీ తగ్గించాలని నేతన్నలు కూడా కోరుతున్నారు. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సి ఉంది. దీనిపై పడుతున్న భారాన్ని చర్చించాలి. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్ టైల్ రంగమని చెప్పుకోవాలి. దేశంలో టెక్స్ టైల్, చేనేత రంగాలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అసవరం గుర్తించాలి. శుష్క వాగ్దానాలు,రిక్త హస్తాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్... తెలంగాణ నేతన్నల కడుపు కొడుతోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తెలంగాణ టెక్స్ టైల్ రంగానికి సాయం చేశామంటూ ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు చెప్పేవన్నీ అబద్దాలన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా అదనపు సాయం చేయలేదని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దేశంలోని ఎన్నో రంగాలను చేసినట్టుగానే టెక్స్ టైల్, చేనేత రంగాలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు. అందుకే చేనేతపైన జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగాహ్యాండ్లూమ్ క్లస్టర్ లను ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉంది. చేనేత పైన జిఎస్టీ రద్దు చేయాలి లేదా టెక్స్ టైల్స్ పైన జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని చేనేత కార్మికులపై కేంద్రానికి ప్రేమ ఉంటే ఈ అగస్టు 7తేదిన జరిగే జాతీయ చేనేత దినోత్సవం నాటికి టెక్స్ టైల్స్, చేనేత రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

➢ మొదటి పేజి తరువాయి

ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజ్రీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

# తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

➢ మొదటి పేజి తరువాయి

వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

# సాగర్, శ్రీశైలంలకు భారీగా వరద

క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దిగువకు 3,14,761 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు శ్రీశైలం జలాశయానికి కూడా వరదనీరు పోటెత్తుతోంది. ప్రాజెక్టు 10 గేట్లను 12 అడుగుల మేర ఎత్తి స్పిల్‌వే ద్వారా 3.10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి 3.93 లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. జలాశయంలో ప్రస్తుతం 204.35 టీఎంసీల నీరు ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. తద్వారా మరో 64,338 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదలవుతోంది.

# తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

➢ మొదటి పేజి తరువాయి

2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు.గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు. ఐటీ పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉండే విధానాలను కొనసాగించాలని కేటీఆర్ తన ట్వీట్‌లో కోరారు. ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్లకు మద్దతు ఇవ్వాలని, కొత్త రకమైన పెట్టుబడులను ఆకర్షించాలని తెలిపారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్ట్ అప్‌లకు అన్ని రకాలుగా సపోర్ట్ ఇవ్వాలని కేటీఆర్ చెప్పారు. మౌళిక సదుపాయాలను నిరంతరాయంగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉండాలని, శాంతి భద్రతలను కఠినంగా అమలు చేస్తే.. రాష్ట్రంలో ఐటీ రంగం సమగ్రమైన వృద్ధి సాధిస్తుందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీకి చెందిన రెండు రంగాలపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఐటీ ఎగుమతులు, ఐటీ ఉద్యోగాల కల్పనలో ప్రస్తుతం సర్కారు వెనకబడి పోయిందని, ఈ రెండింటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని కేటీఆర్ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు.

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్న అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు.కేందప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించు కోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాఫీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల. రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

## వెదురుగట్ట లో తల్లి పాల వారోత్సవాలలో భాగం గా గృహ సందర్శన



గర్భిణీ ల ఆరోగ్యం గూర్చి వారి గర్భిణీ ల గృహాలని సందర్శించిన డాక్టర్ అశ్విత , అంగన్వాడీ టీచర్ లు

చొప్పదండి/ కరీంనగర్ ఆగస్టు 06 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీల, అంగన్వాడీ పిల్లల తల్లుల యొక్క గృహములని స్థానిక డాక్టర్ అశ్విత, అంగన్వాడీ టీచర్ లు సందర్శించారు. ఈయొక్క గృహ సందర్శన లో గర్భిణీ లు తీసుకోవాల్సిన జాగ్రత్త లు, గర్భిణీ లు తీసుకోవాల్సిన ఆహారం గూర్చి వివరించారు

ఈ కార్యక్రమం లో డాక్టర్ అశ్విత, ఏఎన్ఎమ్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ లు రమ,లక్ష్మి నర్సమ్మ, రామలక్ష్మి, ఐకేపీ సీఏ కార్తీక, ఆశా వర్కర్ లు భాగ్య, మంజుల, స్వరూప, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కేరళ వాయనాడ్ వరద బాధితులకు రూ.60వేల నగదు చెక్కును అందించిన కూనంనేని



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఆగష్టు 06/అక్షరం న్యూస్ :

వరదలు ముంచెత్తడంతో సర్వస్వం కోల్పోయిన కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ వరద బాధితులకు జిల్లాలోని పలు మండలాల్లో సేకరించిన వరద సహాయక నిధిని మంగళవారం సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అందించారు. మొదటి దఫా సేకరించిన రూ.60వేల చెక్కును అందించినట్లు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు నిధి వసూలు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాదరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, మండలాల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, బొర్రా కేశవరావు, నయీమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు

- **బదిలీపై వచ్చిన తహసీల్దార్ పీ. నవీన్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కనమళ్ళ రాజశేఖర్ మాల మహానాడు మండల నాయకులు కట్టేకోల లక్ష్మణ్, సంబోజి సునీల్**



చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 06 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల తహసీల్దార్ గా బదిలీ పై వచ్చిన పీ. నవీన్ కుమార్ ని పలు సంఘాల, పార్టీ ల నాయకులు కలిసి చొప్పదండి తహసీల్దార్ గా భాధ్యతలు తీసుకున్న తహసీల్దార్ కి శు భాకాంక్షలు తెలియచేసారు.

నూతనంగా చొప్పదండి తహసిల్దార్ గా బాధ్యత లు తీసుకున్న పొనగంటి నవీన్ కుమార్ ని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.చొప్పదండి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ పొనగంటి నవీన్ కుమార్ ని యువజన కాంగ్రెస్ చొప్పదండి పట్టణ అధ్యక్షులు కనమల్ల రాజశేఖర్, చొప్పదండి యువజన కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి తోడేటి విద్యాసాగర్ వడ్లురి నాగరాజు లు మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.చొప్పదండి తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పోనగంటి నవీన్ కుమార్ ని మాల మహానాడు మండల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కట్టెకోల లక్ష్మణ్, సంబోజి సునీల్,భక్త కుమార్, నల్లాల సతీష్, వేల్పుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనందరం కృషి చేయాలి :



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ...

భద్రాద్రి జిల్లా /కొత్త గూడెం /ఆగష్టు 6/అక్షరం న్యూస్ :

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మననం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర మరువలేనిదని చెప్పారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని చెప్పారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, జిల్లా పరిపాలన అధికారి గన్యా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

### ప్రజావాణిలో గిరిజన ఔట్ సోర్సింగ్ కార్మికుల వినతి ... సీఐటీయూ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : 17నెలలుగా జీతాలులేక ఆకలితో అలమటిస్తున్నాం మాకు జీతాలు ఇప్పించండి అంటూ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సీఐటీయూ యూనియన్ ఆద్వర్యలో గిరిజన కార్మికులు ప్రజావాణిలో నోడల్ ఆఫీసర్ దివ్వా ఐ ఏ ఎస్ కి వినతిపత్రం అందజేశారు. ఈసదర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.మధు , రాష్ట్ర కార్యదర్శి కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ గిరిజన కార్మికులు ఆకాలిబాదలు ప్రభుత్వాని పట్టదా? అని ప్రశ్నించారు.17నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలా?అని ప్రశ్నించారు. జీతాల కోసం ఎన్నిసార్లు అధికారులను కలిసినా పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైనాన్స్ డిఫార్టు మెంట్ లో వేతనాల చెక్కులు పెండింగ్ లో వున్నాయని వాటిని క్లియర్ చేసి వెంటనే జీతాలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు దివ్యా కి విజప్తి చేశారు.క్యాటరింగ్ విధానం వల్ల జీతం 12500నుండి 9200/- తగ్గించారని అన్యాంగా జీతాలు తగ్గించారని జీఓ 60ప్రకారం15600/- జీతం ఇవ్వాలని క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని కోరారు. సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా ఐ ఏ ఎస్ మాట్లాడుతూ కార్మికుల ముందే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రిటరికి పోన్ చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలిని చెప్పారు.ఫైనాన్స్ డిపార్టుమెంట్ లో పెండింగ్ లో వున్న చెక్కులు వెంటనే (పాస్ చేసేవిధంగా )క్లియర్ చేసేవిధంగా ఆర్ధిక శాఖ కార్యదర్శితో మాట్లా డి జీతాలు వచ్చేవిధంగా కృషిచేస్తామని హామ్నిఇచ్చారు.జీఓ 60అమలు జీతాల పెరుగుదస విషయాలు ప్రభుత్వందృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషిచేస్తామని హామ్నిఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కుంజా జయ,బాదవత్ రామ , కట్రం తిరుపతమ్మ, లక్ష్మన్, ఈసం. పద్మ, స్వరూప , లాలయ్య, భద్రమ్మ,బాదవత్ రమేష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తోట కిషన్ ఎం వి ఐ .



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : యూనిట్ ఆఫీస్ భద్రాచలం లో తెలంగాణా రాష్ట్ర సాధన లో ఒకరైన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాటి ఉద్యమంతో పాటు స్వరాష్ట్ర ప్రగతిలో వారందించిన స్ఫూర్తి, సబ్బండ వర్గాల సమున్నతే లక్ష్యంగా సాగిన పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించడమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు మనం అందించే ఘన నివాళి అని ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్, భాస్కర్, యాకుబ్ పాషా, రవి, కామేష్ తదితరులు పాల్గొన్నారు...

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సీలింగ్ ఫాన్స్ పంపిణీ




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : స్థానిక ప్రభుత్వ హై స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన సీలింగ్ ఫ్యాన్స్ పంపిణీ చేయటం జరిగింది. రోటరీ క్లబ్ ఎప్పుడు సామాజిక కార్యక్రమాలలో ముందు వుంటుంది అని పిల్లలు మీరు మంచిగా చదివి వృద్ధిలోకి రావాలని ప్రెసిడెంట్ బాలాజీ చెప్పటం జరిగింది.ఈ కార్యమంలో లో ప్రోగ్రాం చైర్మన్ వరలక్ష్మి సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ పి.శ్రీ మహాలక్ష్మీ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఫీ, సభ్యులు చలపతి, పాషా,శేషుకుమార్, రామకృష్ణ,బాలు మహేంద్ర, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ, ఉపాద్యాయని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 106 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన..ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6( అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వారి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి , ?34, 67,000 /- విలువగల 106 చెక్కులను తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మం నందు లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఏర్పాటు చేసినటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి చెక్కులతో పోల్చుకుంటే ఇప్పటి ప్రభుత్వం ఇచ్చే చెక్కుల్లో అంకెల్లో మార్పు ఉన్నప్పటికీ లబ్ధిదారులకు కొంతమేర సహాయం అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు పూర్తి సహాయం అందిందని నేటి ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న వారి విషయంలో కూడా కోతలు విధిస్తూ వివక్షత చూపుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమం నందు ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ శ్రీమతి మరికంటి ధనలక్ష్మి , మాజీ జెడ్పిటిసి శ్రీమతి పొట్ల శ్రీను కవిత , మాజీ జెడ్పిటిసి ఖమ్మం రూరల్ వరప్రసాద్ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు , తిరుమాలయపాలెం మండల నాయకులు చామకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికీ కఠిన కారగారి శిక్ష...

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6 /అక్షరం న్యూస్ : గంజాయి కేసులో




ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ( ఎఫ్ఎసి %-% మొదటి అదనపు జిల్లా జడ్జి,ఎన్ డి పి ఎస్ స్పెషల్ జడ్జ్ ) పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు తెలిపారు. కేసు వివరాలు ఇలా.అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీకాంత్ తన డ్యూటీలో భాగంగా కూనవరం రోడ్డు సిఆర్పి క్యాంపు భద్రాచలం టౌన్ లో 29 మే 2003న ఉదయం ఏడు గంటలకు వాహన తనిఖీ చేస్తుండగా ఓ డి -30- ఈ -6570 ట్రాక్టర్ పై ఒరిస్సా కు చెందిన మల్కనగిరి జిల్లా చిత్రకొండ పి. ఎస్. ట్రాక్టర్ డ్రైవర్ రఘునాథ్ ధనంజయత్ రబీ%శీ%ద్ర కార ట్రాక్టర్లో 485 కేజీల గంజాయి ప్యాకెట్స్ తో,కారు నెంబర్ ఓ డీ -30- ఈ -4097 కారులో పైలెట్గా కౌసల్య అర్జున్ సింగ్, కౌశల్య నందిని వస్తున్నారు. వారిని ఆపి పరిశీలించగా 485 కేజీలు గల 97 ప్యాకెట్స్ గంజాయి ట్రాక్టర్ లో పట్టుబడినది. వెంటనే పంచనామా చేసి పిఎస్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసుకున్నారు. పైలెట్ కారులో వచ్చిన ఇద్దరూ పారిపోయారు. దర్యాప్తులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో రఘునాథ్ ధన్యాయత్ రబీ%శీ%ద్ర కారా లపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మిగతా ఇద్దరు దొరకగానే సప్లమెంటరీ ఛార్జ్షీట్ ద్వారా వారిని కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. కోర్టులో ముగ్గురి సాక్షులను విచారించిన అనంతరము కేసు పూర్వాపరాలు పరిశీలించి ఇద్దరి పై నేరం ఋజువు కాగా ఇద్దరికీ 10 సంవత్సరాల కఠినకారగార శిక్ష ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. ( కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం టౌన్ నుండి కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి. సి.సుధీర్ , కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్. కే.ఏ.ఘని లు సహకరించారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త.ఆచార్య జయశంకర్ కు ఘననివాళి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : తెలంగాణ సిద్ధాంత కర్త. తొలి దశ.మలిదశ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి తెలంగాణ సాధనకు మూలస్తంభం గా నిలబడ్డ వ్యక్తి. గొప్ప మేధావి కొత్తపల్లి జయశంకర్ సార్ అని బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. మానే రామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రావులపల్లి. మానే మాట్లాడుతూ సాధించిన తెలంగాణ లో ఆ ఫలాలు ప్రజాలందరికి దక్కలాని చివరి వరకు తెలంగాణ కోసం. నిలబడ్డ గొప్ప శిఖరం జయశంకర్ సర్ అని తెలిపారు..ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కోలా రాజు.ఐనాల రామకృష్ణ. లంకపల్లి విశ్వనాథ్.బత్తుల నర్సింహులు. దానియేలు ప్రదీప్. యువరాజు.చిట్టిమల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సమస్యలు లేకుండా తీర్చదిద్దడమే ప్రధాన కర్తవ్యమని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో రూ.10 కోట్ల వ్యయంతో మూసీ నదిపై సన్‌సిటీ - చింతల్‌మెట్ ను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను, రోడ్ డెవలప్మెంట్ పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, బిజెఎంసీ కమీషనర్ శరత్‌చంద్ర, సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, రాందాస్, శ్రీశైలం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కౌన్సిలర్ ఉషారాణి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలందరూ భాగస్వాములై వి జయవంతం చేయాలని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా తాగునీరు, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమం చేపట్టారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న మిషన్ భగీరథను సందర్శించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. తాగునీరు వర్షపునీటి సంరక్షణ అనేది వివిధ ప్రయోజనాల కోసం వర్షపు నీటిని సేకరించడం నిల్వ చేయడం, ఉపయోగించడం, శుభ్రం చేసుకోవడం, తాగడం వంటి వివిధ అవసరాల కోసం, వర్షపునీటి సంరక్షణ వ్యవస్థలు నీటి కొరత కరువులకు సమర్థవంతమైన విలువైన పరిష్కారాలుగా ఉంటాయని తెలిపారు. ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా నీటి బిల్లులపై డబ్బును ఆదా చేసుకోవచ్చని, మున్సిపల్ నీటి సరఫరా పై ఆధారపడడం తగ్గుతుందన్నారు. అన్నిటికంటే ఎక్కువ నీటిని ఆదా చేయడంలో సహాయపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంజుల, వాటర్ సూపర్వైజర్ లక్ష్మణ్, వివిధ వార్డులకు సంబంధించిన వాటర్ లైన్ మెన్లు, శానిటేషన్ సూపర్వైజర్లు, వర్కర్లు ఆర్పి సోనీ, మహిళలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట గ్రీన్ యాత్ర ఎన్జీవో సంస్థ ప్లాంటేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ : బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ వార్డులోని ఎర్రగుంటలో గ్రీన్ యాత్ర ఎన్జీవో సంస్థ ప్లాంటేషన్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. సంస్థ ప్రతినిధి బషీర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వారు చేస్తున్న ప్లాంటేషన్ గురించి వివరించారు. అర్బన్ సిటీలలో సిఎస్ఆర్ నిధుల సౌజన్యంతో పట్టణ ప్రాంతంలోని ప్రజలకు కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన గాలిని అందించడమే వారి లక్ష్యమన్నారు. అందులో భాగంగానే ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, మీయావాకి పద్ధతిలో ప్లాంటేషన్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ మేరకు వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలా ఎన్జీవో సంస్థలు అందరికీ ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఇలాంటి సంస్థలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. నియోజకవర్గంలో ప్లాంటేషన్ వృద్ధికి తన వంతుగా సహకారం ఎప్పుడు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి బషీర్ మున్సిపల్ కమిషనర్, శరత్చంద్ర కార్పోరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాటేదాన్ లో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా...






- **12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు**
- **తప్పిన ప్రాణాపాయం**
- **స్వల్పగాయాలతో బయటపడ్డ చిన్నారులు**
- **బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలు**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు.**
- **ప్రైవేటు పాఠశాల డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సుబోల్తా.**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ : పిల్లలను ఎక్కించుకునేందుకు ఆపి ఉన్న ఓ స్కూల్ బస్సు డ్రైవర్ లేకుండానే వెనక్కు వెళ్లి పల్టీ కొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది. హ్యాండ్ బ్రేక్ తొలగింపోవడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాధమికంగా తెలిసింది. డ్రైవర్ బస్సు డ్రైవింగ్ సిట్ లో లేకపోవడంతో ఈప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. కాటేదాన్ లో ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో 12 మంది విద్యార్థులు స్వల్ప గాయాలకు గురయ్యారు. వివరాలు, స్థానికులు, స్కూల్ నిర్వాహకులు, పోలీసుల కథనం ప్రకారం... కాటేదాన్ లోని పైనీర్ కాన్సెప్ట్ స్కూల్ స్కూల్ నుంచి సాయంత్రం 4.30 గంటల సమయంలో విద్యార్థులను వారి ప్రాంతాలలో దింపి రోజు మాదిరిగా డ్రైవర్ ఆదిల్ సుమారు 25 నుంచి 30 మంది విద్యార్థినీ విద్యార్థులను ఎక్కించుకుంటున్నాడు. బస్సును వెనక వైపు చాలా డౌన్గా ఉన్న ప్రాంతంతో నిలిపిన డ్రైవర్ హ్యాండ్ బ్రేక్ వేసి దిగిపోయాడు. అంతలో ఎంజరిగిందో ఏమో బస్సుల్లోని విద్యార్థుల్లో ఎవరో హ్యాండ్ బ్రేక్ తొలగించినట్లు తెలుస్తుంది. దాంతో వెనుక వైపు డౌన్గా ఉండడంతో బస్సు ఒక్కసారిగా డ్రైవర్ లేకుండానే వెళ్లింది. ఆ ప్రక్కనే పార్కు చేసి ఉన్న ఇండికా కారును ఢీకొట్టిన బస్సు ఫల్టి కొట్టింది. క్షణాల్లో ఊహించని విధంగా జరిగిన ఈ ప్రమాదంలో బస్సు బోల్తా పడడంతో అందులోని విద్యార్థులు, ఒక టీచర్, ఆయా హాహా కారాలు చేస్తే పెద్ద ఎత్తున రోధిస్తూ కేకలు వేయడం గమనించి స్థానికులు పరుగున అక్కడకు చేరుకున్నారు. బస్సు అద్దాలను పగుల గొట్టి అందులోని విద్యార్థులను సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన వారిని కాటేదాన్లోని లక్ష్మీ హాస్పిటల్ కు తరలించారు. స్వల్పగాయాలకు గురైన విద్యార్థులకు చికిత్స చేసిన వైద్యులు ఆందోళనకర పరిస్థితిలు ఏమి లేనట్లు వెల్లడించారు.

దాంతో విద్యార్థుల తల్లిదం డ్రులు, స్కూల్ నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన విద్యార్థుల్లో 6వ తరగతి విద్యార్థి అభిషేక్, 7వ తరగతి విద్యార్థులు దీపక్, కాతిఫ్, విశాల్క్ ఆకృతి, జేష్, 8వ తరగతి విద్యార్థులు ఆయుష్ తోపాటు 9వ తరగతి విద్యార్థులు కాషాఫ్, భాగ్యలక్ష్మి ,నిహారిక, ప్రభాస్కర్,10వ తరగతి విద్యార్థి వైష్ణవి ఉన్నట్లు తెలిపింది.

### ఇలాంటి సంఘటనలు జరుగొద్దు: ఎమ్మెల్యే

బస్సు బోల్తా పడి విద్యార్థులు కాపడినట్లు సమాచారం అందుకున్న రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెంటనే కాటేదాన్లోని లక్ష్మీ ఆసుత్రికి చేరుకున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరమార్ధించిన ఆయన వైద్యులతో వారి ఆరోగ్య పరిస్థితి పై వాకజ్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ డౌన్ ఉన్న ప్రాంతంలో డ్రైవర్ బస్సు ఆపడం వల్లనే ప్రమాదం జరిగిందని తెలుస్తుందన్నారు. అట్లాంటి సందర్భంగాల్లో వాహనం వెనక్కు వెళ్లకుండా రాయిని అడ్డుపెట్టి ఉండే ఈ ఘోరం జరిగి ఉండేది కాదని ఆయన గుర్తు చేశారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు, సిబ్బంది యాజమాన్యం పూర్థి స్థాయిలో వైద్యాన్ని చేయిచాలని ఆయన సూచించారు. దేవుడి దయతో ప్రాణ నష్టం జరగలేదని, ఇక పై ఇట్లాంటి సంఘటనలకు తావు లేకుండా పాఠశాబల యాజయాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

దురదృష్టకరం: కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురికావడం చాలా దురదృష్టకరమని మైలర్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసుప్రతికి చేరుకుని ఆయన విద్యార్థులకు తగిలిన గాయాలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం వార్త కలచి వేసిందన్నారు. సంఘటన దురదృష్టకరంగా భావిస్తున్నట్లు తెలిపారు.

### విద్యార్థుల ఆరోగ్య పరిస్థిని పరిశీలించిన ఏసిపి శ్రీనివాస్

కాటేదాన్ లో బస్సు ప్రమాదంలో విద్యార్థులు గాయపడినట్లు సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ ఏసీపీ టీ.శ్రీనివాస్ లక్ష్మీ హాస్పిటల్ కు చేరుకుని విద్యార్థులను పరమార్శించారు. వారికి తగిలిన గాయాలను పరిశీలించిన ఆయన ఆరోగ్య పరిస్థితులపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల నిలిపిఉన్న బస్సు వెనక్కు వెళ్లి ప్రమాదం జరిగిందని, దీని పై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

### ఆందోళన ఏమిలేదు. స్వల్పగాయాలే విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది: ఎఈఓ కె. శంకర్ రాథోడ్

కాటేదాన్లో స్కూల్ బస్సు బోల్తా పడిన సమాచారం అందోళకరంగా ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి జె శంకర్రాథోడ్ తెలిపారు. ప్రమాదస్థలిని పరిశీలించిన ఆయన అక్కడ నుంచి అనుపత్రికి చేరుకుని విద్యార్థులకు అందిస్తున్న వైద్య చికిత్సలను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పాఠశాలకు చేరుకుని బస్సులో వెళ్లెందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఎంఈఓ ప్రమాద ఘటన నిలిపి ఉన్న బస్సు వల్ల జరిగిందని, చానికి డ్రైవర్ నిర్లక్ష్యం ఏమేర ఉందాన్నదాని పై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలో ప్రతి పాఠశాల నిర్వాహకులతో బస్సుల్లో విద్యార్థుల రాకపోకలు జరిగే సమయంలో ఏలాంటి భత్రాపరమై చర్యలు తీసుకోవాలన్న వాని పై ప్రత్యేకంగా సూచనలు చేయనున్నట్లు వెల్లడించారు.

### హ్యాండ్ బ్రేక్ ఏలా తొలగింది..?: పోలీసులు

పిల్లలు బస్సులో ఉన్న సమయంలో డ్రైవర్ ఎందుకు అక్కడ లేడు అన్న విషయతో పాటు వేసి ఉన్న హ్యాండ్ బ్రేక్ తోలగడానికి కారణాలపై ప్రత్యేక విచారణ చేస్తున్నట్లు మైలర్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ పి. నరేందర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. కాగా, జరిగిన ప్రమాడం హ్యాండ్ బ్రేక్ తోలగడం వల్ల జరిగిందా..? లేక డ్రైవర్ తప్పిదం వల్ల చోటు చేసుకుందా అన్న కోణంలో కేసు నమోదు చేసుకుని మైలర్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , జడ్పిటిసి ల పాలకవర్గ పదవి వీడ్కోలు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం





### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , జడ్పిటిసి సభ్యుల పాలకవర్గ పదవీ వీడ్కోలు సభ జడ్పీ సీఈవో వినోద్ , డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులను జిల్లా పరిషత్ సిబ్బంది మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జడ్పిటిసి సభ్యులను సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ఉద్యోగులను ఐదు సంవత్సరాలు పాటు పదవికి వన్నె తెచ్చే విధంగా సహకరించినందుకు వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉద్యోగులు, జడ్పిటిసిలు ఎంపీపీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల వివిధ హెూదాల్లో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి ఎన్జీవోస్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : ఘనంగా టి ఎన్జీవోస్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా కీర్తించడం జరిగింది. ఈ సందర్భంగా దెక్క నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగామి అని కీర్తించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఆశాంతం ప్రజల్ని ఒక తాటి మీదకు తీసుకువచ్చి తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో ఉవ్వెత్తిన ఎగరవేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ ఉద్యమానికి దశ దిశ సూచించి ఒక దిక్సూచిలా ముందుకు సాగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు గాంధీ లింగమూర్తి అంజిబాబు హరి శ్రీనివాస్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రేషన్ సరఫరా సక్రమంగా చేపట్టాలి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్...



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

ప్రజలకు రేషన్ సరఫరా సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, నగరంలోని బురహాన్ పురం లోని రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ షాపులో స్టాకు పరిశీలించారు. స్టాకు వివరాలు రేషన్ షాపులో ప్రదర్శించాలన్నారు. ప్రజలకు రేషన్ పంపిణీ వేళలు పాటించాలని, ఫిర్యాదులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. అక్రమ నిల్వలు, నిబంధనల ఉల్లంఘనలు ఉపేక్షించేది లేదని, తగుచర్యలు చేపట్టబడునని అదనపు కలెక్టర్ అన్నారు.

## మెగా జాబ్ మేళా ఈనెల 13 న 20 కంపెనీలతో ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 13 న (20) కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, మోర్, అపోలో ఫార్మసీ, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, పేటియం, వరుణ్ మోటార్స్, జీఎంఆర్ కార్గో, ఎల్ఐసి ఇండియా, గ్లాండ్ ఫార్మా, కె ఎస్ టే కర్స్, స్విగ్గి, వంటి కంపెనీలలో ఉద్యోగ కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత రేశ్యుమే, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 13న ఉదయం 9:30 గంటలకు గిరిజన భవనం ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణము నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరుతూ, అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఇంకా పూర్తి సమాచారం కొరకు 81 43 84 0 9 0 6,6 3 02 6 0 8905 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు

## ఆటో సిస్ డ్రైవర్ పై కేసు నమోదు...ఎస్సై బి రామ్మోహన్




రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 6 (అక్షర న్యూస్)

గంభీరావుపేట మండలం పరిమితికి మించి అటులో ప్రయాణికులను తీసుకెళ్తే ప్రమాదం పోయే పరిస్థితి ఉందని ఎస్ఐ హెచ్చరించారు శ్రీగాద గ్రామ బ్రిడ్జి వద్ద పరిమితికి మించి ఆటోలో ప్ర య ా ణి క ు ల న ు తీసుకుపోతున్న మెదక్ జిల్లా హవేలీ ఘన్ పూర్ మండలం పాతూరి గ్రామానికి చెందిన మూడవత్ సురేష్ ఆటోను ఎస్సై బి రామ్మోహన్ పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు ఆర్టిఓ నిబంధనల ప్రకారం ఆటోలు నడుపుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఐటీడీఏలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 90 వ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 6/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ 90 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ,ఏ సి ఎం ఓ రమణయ్య ఏటీడీవో అశోక్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, కొండ రెడ్ల అధికారి నరేష్,జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉండేదని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



చొప్పదండి /కరీంనగర్ ,ఆగస్టు 06 (అక్షరం న్యూస్ )

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం రోజున చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, డ్రై ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్,కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ,ప్రోగ్రాం చైర్మన్ సిరిపురం రాజు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల కృష్ణ హరి, కొల్లూరి జితేందర్, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, అంగన్వాడీ కేంద్రం ఇంచార్జ్ రజిత పాల్గొన్నారు.

## దళిత బంధు పథక యూనిట్ల పరిశీలన..

- ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి..
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

చింతకాని మండలంలో మంజూరయిన దళిత బంధు పథక యూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చింతకాని మండల గ్రామ చింతకాని మండలంలో మంజూరయిన దళిత బంధు పథక యూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో స్యాచురేషన్ మోడ్ లో దళిత బంధు పథకాన్ని అమలు చేశారన్నారు. మండలంలోని 25 గ్రామాల్లో 3462 మంది లబ్ధిదారులను గుర్తించగా, 1888 మంది లబ్ధిదారులకు దళిత బంధు సంపూర్ణ లబ్దిని అందించగా, మిగతా 1574 మంది లబ్ధిదారులకు మొదటి దఫా యూనిట్ల మొత్తం మంజూరుచేయడం జరిగిందన్నారు. దళిత బంధు గ్రామ ప్రత్యేక అధికారులు మొదటి యూనిట్ మొత్తం మంజూరు చేసిన లబ్ధిదారులకు సంబంధించి యూనిట్లు, వారి స్థితిగతుల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. యూనిట్లు గ్రౌండింగ్ అయి, సక్సెస్ గా రన్ అవుతూ, రెండో విడత మంజూరుకు ఎదురు చూస్తున్నవి లేదా మరో క్రొత్త యూనిట్ మంజూరు ఆవశ్యకత ఉన్నది విచారణ చేయాలన్నారు. రెండో దశలో యూనిట్లు మంజూరయి, కొంత కాలం నడిచి ఫెయిల్ అయినవి గుర్తించి, అట్టి యూనిట్ల విషయమై డిఆర్డీఏ ఏపీఎం ల సహకారంతో విచారించి అనుభవం లేక ఫెయిల్ అయింది, కారణాలు తెలుసుకొని, రిహాబులిటేషన్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడో దశలో దారి మళ్ళిన యూనిట్లు గుర్తించి, ప్రస్తుతం ఫిజికల్ గా లబ్ధిదారుల వద్ద లేనివాటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయి ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్సి కార్పొరేషన్ సహాయ ఎక్జిక్యూటివ్ సంచాలకులు నవీన్ బాబు,

దళిత బంధు చింతకాని మండల గ్రామ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80 శాతం పైన హాజరు వాళ్లను, 50 నుండి 80 శాతం మధ్య హాజరు, 50 శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి, 50 నుండి 80 శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టాలని, టిఎల్ఎం ల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై, అంశంపై బెస్ట్ టిఎల్ఎం లను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పేరెంట్, టీచర్ మీటింగ్ లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎం లలో తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువుపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి, తల్లిదండ్రులకు చూపాలన్నారు. తరగతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ప్రణాళిక చేయాలన్నారు. పాఠశాలల్లో స్థలం ఉన్నవాటిని గుర్తించి న్యూట్రీ గార్డెన్ల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. గార్డెన్ నిర్వహణ పిల్లలు, ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు. వచ్చే వారంలోగా ప్రతి మండలంలో కనీసం 15 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే, ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల గూర్చి అవగాహనా



దేశాయిపేట అంగన్వాడీ లో తల్లి పాల వార్షికోత్సవము

చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 06 (అక్షరం న్యూస్ )

ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో దేశాయిపేట అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు.తల్లి పాల ప్రాముఖ్యత గూర్చి వివరిస్తూ ముర్రు పాలు కేవలం 6 నెలల వరకు అలాగే తల్లిపాలు 2 సవంత్సరాల పిల్లల వరకు తల్లి పాలు కొనసాగించాలని పిల్లల ఆహారం లో పోషకాహార ప్రాముఖ్యత, నార్మల్ ప్రసవాలు గురించి అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమానికి గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ రావు,ఐసి డిఎస్ సూపర్ వైజర్ రమాదేవి ఐకేపీ సిఏ లక్ష్మి, ఏఎన్ఎమ్ లక్ష్మి,అంగన్వాడీ,టీచర్ కృష్ణవేణి,తల్లులు హాజరు అయ్యారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పి ఓ.పాక ధర్మపురి మరియు చరిత్ర విభాగ అధ్యాపకులు డాక్టర్.ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొత్తపల్లి జయశంకర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటలో నిర్వహించిన పాత్ర 1952 ముల్కీ నాన్ ముల్కీ ఉద్యమం ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ 1969 మలిదశ తెలంగాణ ఉద్యమం విద్యార్థులు నిర్వహించిన పాత్ర గురించి వివరించారు చరిత్ర అధ్యాపకులు ప్రభాకర్ మాట్లాడుతూ జయశంకర్ విద్యార్థి దశ నుంచి అధ్యాపక వృత్తి వరకు నిర్వహించిన పాత్ర నీళ్లు నిధులు నియామకలలో తెలంగాణకు జరిగిన అన్యాయం మరియు మన సంస్కృతి పై జరిగిన దాడి ఆర్థిక అసమానతలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరించారు జయశంకర్ ఆశ సాధనకు విద్యార్థులు కూడా అంతటి కృషి చేయాలని కోరారు అనంతరం తెలంగాణ గేయాన్ని ఆలపించారు.ఇట్టి కార్యక్రమంలో %×ూాజ% కోఆర్డినేటర్ %%.ఆంజనేయులు %ఔజుజ% కోఆర్డినేటర్ వాణి %ూఖజ% కోఆర్డినేటర్ %జీ% శ్రవణ్ కుమార్ డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ %ఖ౨% బిక్షమయ్య శ్రీనివాస్ మనోహర్ కృష్ణ ప్రసాద్ మహేష్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 06(అక్షరం న్యూస్):

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం భీమదేవరపల్లి మండలంలో ఘనంగా జరిగాయి. ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆవరణలో నాయకులు, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జయశంకర్ జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం శ్రమించారని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, ద్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరన్న నక్షత్ర దీక్షలో మంత్రి పొన్నం



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 06(అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నక్షత్ర దీక్ష మాలను స్వీకరించారు. ప్రతి యేడు శ్రావణమాసంలో వీరభద్రుడి ఆలయంలో భక్తులు నక్షత్ర దీక్ష స్వీకరించడం ఇక్కడి ఆనవాయితీ. గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష స్వీకరిస్తానని మొక్కుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కు నెరవేరడంతో, వీరన్న కు మొక్కుబడిగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రి పొన్నం ప్రభాకర్ 27 రోజుల నక్షత్ర దీక్షను స్వీకరించారు. వీరభద్ర స్వామి దేవాలయ నియమ నిబంధనల ప్రకారం వీరభద్రుడి నామస్మరణతో అన్ని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక ఉద్యమకారుడు గద్దర్ ప్రథమ వర్ధంతి



జ్యోతి నగర్, ఆగస్టు 6: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజాస్వామిక ఉద్యమకారుడు గద్దర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ , తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, నేతకాని మహర్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్యలు అన్నారు. మంగళవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ కూడలిలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి వారు హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా%ౌ% పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. గద్దర్ పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి, తెలంగాణ జన సభతో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు అన్నారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన పుట్టిన నుండి తుది శ్వాస విడిచే వరకు ప్రజల కోసం తన గొంతు వినిపించారని తెలిపారు. నేటి యువతరం వారి స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు భరత్ గౌడ్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధరవేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, పుట్ట సుధాకర్, రాకం శ్రీనివాస్, దూట అరుణ్ కుమార్ ఆత్రం హరీష్, జనగామ రాజన్న, ఎఫ్ సి ఐ క్రాస్ ఆటో యూనియన్ నాయకులు కుమార్, శ్రీనివాస్, రాజు ,రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



కరీంనగర్, చిగురుమామిడి ఆగస్టు 06 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సంఘము అధ్యక్షులు చెల్పూరి విష్ణమా చారి, ప్రదాన కార్యదర్శి మంతెన సాంబమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్తయ్య, మామిడాల సాంబమూర్తి, శ్రీరాముల మహేందర్, మంతెన కుమార్, ఉత్తమాచారి, మంతెన శ్రీనివాస్, చేల్పూరి రవీంద్రచారి, ఎన్.రమేష్, శ్రీరాముల లక్ష్మణ్ చారి, నర్సింగోజు విద్యాసాగర్, మహేంద్రచారి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : తహసీల్దార్ విజయ్ కుమార్



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 06 (అక్షరం న్యూస్)

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కే.విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని రాష్ట్ర సాధనకు అంకితం చేసిన మహానీయుడు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ాశ గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ మేనేజ్మెంట్ సిట్లకు అడ్మిషన్లు ప్రారంభం

మద్నూర్ / ఆగస్టు 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు మేనేజ్మెంట్ సిట్ల కొరకు ఆగస్టు 14 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ సలాహుద్దీన్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండల కేంద్రంలోని మైనారిటీ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన మైనారిటీ (ముస్లిం ) విద్యార్థులు, ఇతర వర్గస్థులకు చెందిన విద్యార్థులు పాలిటెక్నీక్ డిప్లొమా కోర్సులు 1) డి. సి.ఈ, 2) డి. ఈఈఈ. 3 సంవత్సరాల కోర్సులకు మేనేజ్మెంట్ విభాగంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పాలిటెక్నీక్ కోర్సుల ద్వారా విద్యార్థులు ఆయా రంగాలలో ఉజ్వల భవిష్యత్తు కొరకు ఉపాధి కలుగటం జరుగుతుందని తెలిపారు. అడ్మిషన్ల కొరకు ఈ క్రింద ఇవ్వబడిన 9440442028, 9030969239 నంబర్లకు కాల్ చేసి అడ్మిషనలతో పాటు పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుసుకోవాలని కోరారు.

## మున్సిపల్ కార్మికురాలి అంతిమయాత్రలో పాల్గొన్న చైర్ పర్సన్ :గడ్డం ఇందుప్రియ



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి – ఎల్లారెడ్డి/ఆగ స్టు 6/అక్షరం న్యూస్: కామారెడ్డి మున్సిప ల్ కార్యాలయంలో సానిటేషన్ విభాగంలో పనిచేసే కార్మికురాలు భజనకంటి లక్ష్మి అ నారోగ్యంతో మరణించడంతో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్ సుజాత తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుం బ సభ్యులను పరామర్శించి మృతదేహాని కి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ప్రభుత్వపరంగా వారి కి రావలసిన అన్ని విధాల సదుపాయలను కల్పిస్తామని ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పిం చి ఆదుకుంటామని సూచించారు ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు శివ వంశీ మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ యూనియన్ జిల్లా అ ధ్యక్షులు రాజనర్సు జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ ప్రభు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## పల్లెల్లో పచ్చదనమే ప్రగతికి సోపానం



హనుమకొండ జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత

హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 06(అక్షరం న్యూస్):

పల్లెల్లో పచ్చదనమే ప్రగతికి సోపానం అని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. ఆగస్టు 05 నుంచి 09 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “స్వచ్ఛ ధనం-పచ్చదనం” కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి గ్రామాల్లో రెండవ రోజు చేపట్టిన పనులను జడ్పీ సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యం, వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, అనంతరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లో కృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల పై గుంతలు పూడ్చడానికి తొలిసారి కోల్డ్ మిక్స్ ఉపయోగం

**జిల్లాలోని రహదారులపై గుంటలు లేకుండా కోల్డ్ మిక్స్ జిల్లా కలెక్టర్ :జితేష్ వి. పాటిల్**





భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.06/ అక్షరం న్యూస్ బీ రోడ్ల పై ఉన్న గుంతలను

పుడ్చడానికి ట్రాఫిక్ కు అంతరాయము లేకుండా 10 నిమిషాల్లో గుంతలను పుడ్చే రేడిమెడ్ కోల్డ్ మిక్స్ ను కొత్తగూడెం జిల్లా లో మొదటగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం కొత్తగూడెం ద్వారా తీసుకోని వచ్చి మొదటగా అండర్ బ్రిడ్జి క్రింద వర్షాకాలంలో గుంతలు ఏర్పడి నీరు నిలవడం వల్ల ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు పడుతున్న గుంతను ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి సమక్షంలో పూడ్చడమైనది, జిల్లాలోని రహదారులపై గుంటలు లేకుండా ఏర్పాటు చేసే కార్యక్రమం మొదట కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషు మరియు స్థానిక కౌన్సిలర్స్, మున్సిపాలిటీ డిఈ రవి మరియు సానిటేషన్ ఇన్స్పెక్టర్లుచారీ, చవాన్, జవానులు నవీన్,రవి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో ఆర్థిక సహాయం..



ఖమ్మం/ వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో వైరా బ్రాహ్మణపల్లి కి చెందిన నీరు పేదరాలు అయిన కేసా కోటేశ్వరి

తల్లి మరణించగా దహనసంస్కారాలు కోసం సహాయం చేయమని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారిని అడగగా వారు స్పందించి 5000/- రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ డాక్టర్ హరిత ఆర్థికసహాయం తో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా వారికీ అందించారు.

## విశ్వ బ్రాహ్మణ, విశ్వ కర్మ ఐక్య సంఘము ఆధ్వర్యంలో జయ శంకర్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రం లో మండల విశ్వ బ్రాహ్మణ విశ్వ కర్మ సంఘము మండల అధ్యక్షులు నార్మల సద్గుణ చారీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయి లు పంచిపెట్టారు ఈ సందర్భంగా సద్గుణ చారీ మాట్లాడుతూ తొలిదశ నుం చి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వా రు అందించిన పోరాటస్ఫూర్తిని వారు కొనియాడారు అనంతరం మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను, ఉద్యోగ, వ్యాపారులను, విద్యార్థులను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించా రన్నారు.తెలంగాణ జాతి పీత గా జయశంకర్ పేరును ప్రకటించాలని,ట్యాంక్ బండ్ పై కంస్య విగ్రహం ఏర్పటు చేయాలని ప్రభుత్వం ను కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు నర్మాల సద్గుణ చారి కల్వకోట రాజు మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి ముస్తాబాద్ పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరగంటి సత్యం నందం. మాజోజ్ లక్ష్మీరాజం బ్రహ్మచారి శ్రీనివాస్ నవీను రాంప్రసాద్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది గారి శ్రీనివాస్ ముద్దం రాజెందర్ రెడ్డి. బిఆర్.యస్.నాయకులు చెవుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి డ్రైడే నిర్వహించిన కౌన్సిలర్ మాది నేని సునీత



ఖమ్మం/వైరా ఆగస్టు 6( అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలోని 5వార్డు లో కౌన్సిలర్ మాదినేని సునీత పరిశుభ్రత

పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మునిసిపాలిటీ సిబ్బంది తో కలిసిమంగళవారం డ్రెడే కార్యక్రమం నిర్వహించారు.ఐదోవ వార్డ్లో వాటర్ ట్యాంకర్ దగ్గర వున్న చెత్తను తొలగించి అక్కడ వున్న వ్యర్థల తో వున్న బావి లో దోమల నివారణకు కిమ్ పాయిజన్ మందును పిచికారీ చేయించారు. అనంతరం వార్డు పరిధిలో నీటి సంరక్షణ పై అవగాహన చెత్తను తొలగించే కార్యక్రమం చేపడుతున్నామని సునీత తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా

ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించాలని సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆపిసీర్ నర్సింహా రావు, ఆర్పీ నాగమణి, ఆశా వర్కర్ రేణుక, మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చెట్ల కొమ్మల తొలగింపు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్టు -7(అక్షరం న్యూస్ )

మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా గుబురుగా పెరిగిన చెట్లు, కొమ్మలు ముళ్ళ కంపలతో ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు బుధవా రం నామపూర్, గూడెం గ్రామాల మధ్య మూల మలుపుల వద్ద రహదారి కి అడ్డుగా ఉన్న వాటిని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ చెట్ల, కొమ్మలను , ముళ్ల కంపలను తొలగింప చేశారు. ఈ సందర్బంగా ఎస్ ఐ మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు పెరగడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతారని ఇటీవల పలు చోట్ల వాహనాదారులు ప్రమాదానికి గురయ్యారని తెలిపారు ఏదైనా గ్రామం లో ఈ తరహా చెట్ల కొమ్మ లు ఉంటే దృష్టికి తీసుకురావాలని లేదా గ్రామ పంచాయతీ దర్శన చేతులో ఉంటే వాటిని తొలగించాలని కోరారు కాగా ఎస్ఐ పనితీరుపై పలువురు ప్రశంసించారు

# ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి...




ఖమ్మం /వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ లో తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా, స్వరాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆది నుంచి మలిదశ ఉద్యమము వరకు అలుపెరగని పోరాటం చేశారని, నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో తెలంగాణ జాతిపితగా చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, రాధాకృష్ణ ,శ్రీధర్, కస్తూరి, పుల్లయ్య, శంకర్రావు, చంద్ర ప్రకాష్, రాంబాబు, నరసింహారావు, సులోచన, భీమ్ సింగ్, హతిరామ్, వీరయ్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు



అక్షరంన్యూస్ : దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఎ. నాగమణి ని కౌన్సిలర్ రామారం శ్రీహరి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోడ నరేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కమిషనర్ నాగమణి కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ శ్రీహరి గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేష్ లు మాట్లాడుతూ... దమ్మాయిగూడ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

# భారీ వర్షానికి తల్లాడ మండలంలో పొంగిన వాగులు, వంకలు..

**గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం..**

**కనీసం పరిశీలించని తల్లాడ మండల అధికారులు..**





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. రాత్రి తెల్లవారులు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వాగులు పొంగి ప్రవహించాయి. తల్లాడ పట్టణంతోపాటు నారాయణపురం గ్రామానికి వెళ్లే ఇందిరా కాలనీ వద్ద భారీగా వరద నీరు చేరి చెరువును తలపించింది. అదేవిధంగా వెంకటగిరి, రామచంద్రపురం గ్రామాల వద్ద ఏరు రావడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా మండలంలోని కేశ్వాపురం, పినపాక వెళ్లే రహదారులన్నీ వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలను ఎదుర్కొన్నారు. వీటితోపాటు తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల్లో వరద నీరు భారీగా చేరుకుంది. ఇంత జరుగుతున్నప్పటికీ మండల అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నారు. కనీసం పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచిన సందర్భాలు ఎక్కడా లేవు. అధికారులు కనీసం చూడటానికి కూడా గ్రామాలకు రావటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. భారీగా వర్షం వచ్చి దోమల వృద్ధి చెంది ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో భారీగా వస్తున్నప్పటికీ మండల అధికారుల్లో ఏమాత్రం కూడా చలనం లేదు. కావున ఈ మండలం పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పనిచేయని మండల అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకొని, పారిశుద్ధ్య విషయంలో మండల ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# తాగునీటి సమస్యపరిష్కరించినఎమ్మెల్యే



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు6/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక నిధులతో వెంటనే కాలనీలో బోర్ వేయించారు బోరు బావిలో పుష్కలంగా నీరు రా వడంతో కాలనీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు ఎంతో కాలంగా నీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీవాసులు బోరు బావిలో పుష్కలంగానీరు రావడంతో మిఠాయిలు పంచుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశం సాయిలు వినో ద్ గౌడ్ అరుణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలి...

**మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు**





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6( అక్షరంన్యూస్)

ఖమ్మం/హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎం.పి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజలు కలకాలం గుర్తుంచుకునే మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా జీవించారన్నారు. జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సు, తెలంగాణ ఉద్యమానికే ధారపోసిన ఆయన ఆశయం స్ఫూర్తిదాయకమన్నారు.

నామ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి కొరకు అడుగులు వేశారన్నారు. జీవితాంతం తెలంగాణ కోసమే తపించి, తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ అంటే మాజీ సియం కేసిఆర్ కు అమితమైన గౌరవం ఉందని, అందుకు నిదర్శనంగానే రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక జిల్లాకు, అలానే ఒక విశ్వవిద్యాలయానికి కూడా జయశంకర్ సార్ పేరు పెట్టారని నామ పేర్కొన్నారు.

నేటి యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రజా హితం, ఆర్థికాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాల్లో జయశంకర్ సార్ ఆశయాలను సాకారం చేయాలని నామ ఆకాంక్షించారు. ప్రొ. జయశంకర్ సార్ తెలంగాణ జన హృదయాల్లో సదా నిలిచి ఉంటారని నామ నాగేశ్వరరావు అన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**స్వయం ప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా బీజేపీ నిర్ణయాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు: ఎండీ. యాకూబ్ పాషా**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.06/ అక్షరం న్యూస్‌బీ వక్ఫ్ సంపదను దోచుకునేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించడానికి ప్రయత్నిస్తోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తికి, మత స్వేచ్ఛకువిఘాతం కలిగించేలా వక్ఫ్ చట్టంలో సవరణలకు కేంద్రం ప్రతిపాదనలు తీసుకువచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. వక్ఫ్ చట్టం 1995ను దాదాపు 40 మార్పులతో సంవరించాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఉప వెంటనే సంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డుల పరిధిలో గల 8 లక్షల72 వేల 321 స్తిర ఆస్థులు అనగా 9 లక్షల 40 వేల ఎకరాల భూములుండగా వీటి విలువ 1.2 లక్షల కోట్లు ఉంటుందని, ఇదంతా ముస్లీం పూర్వీకులు తమ ఆస్థులలో కొంత భాగం ధానంగా చేసినవేనని, ఈ వక్ఫ్ భూములు కేంద్రానికి చెందినవి కావని, ఈ ఆస్థులు స్వచ్ఛందంగా ముస్లీం సమాజానికి మాత్రమే వినియోగిస్తారే తప్ప అమ్మకాలు, కొనుగోలుకు అవకాశం లేదని, ఈ భూములను పర్యవేక్షించటానికి ఇస్లాం షరియత్(చట్టం) ప్రకారం వక్ఫ్ బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వక్ఫ్ చట్టం 1995ను 2013వ సంవత్సరంలోనే సవరణలు చేయటం జరిగిందని, కేంద్రం కొత్తగా ఈ చట్టాలను సవరణ చేయాల్సిన అవసరం లేదని, ఒక వేళ సవరణ చేయవలసిన అవసరం ఉన్న యెడల ముస్లీం మత పెద్దల అభిప్రాయాల ద్వారా మాత్రమే మార్పులు, చేర్పులు చేయాలని, అలా కాకుండా కేంద్ర క్యాబినెట్ లోని పెద్దలతో చర్చించి స్వచ్ఛందంగా పార్లమెంటు లో బిల్లులు ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలన్నారు.

# ధరణిలో దరఖాస్తుల తిరస్కరణ..!

**ధరణిలో భూమి పట్టా కోసం చేసుకున్న దరఖాస్తులు రిజక్ట్**

**క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తిరస్కరణలు**

**మీసేవలో వేల రూపాయలు చెల్లించి నష్టపోతున్న బాధితులు**




హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 06(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భూమి పట్టాల కోసం ధరణిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులుదారులకు రెవెన్యూ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా పెండింగ్ సైన్, వారసత్వ భూముల కోసం చేసుకున్న అప్లికేషన్లు పట్టుకుని ఆఫీసుల చుట్టు ప్రదక్షణలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఒక అధికారి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ఉంటేనే వారసత్వ భూములకు పట్టాలు ఇస్తామంటుంటే, అవసరం లేదని మరో అధికారి చెప్పి ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకం లేని భూముల పట్టాలు చేయాలంటే క్షేత్రాస్థాయి లో పరిశీలించాలని ఓ అధికారి వేలకు వేలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే అధికారి మీసేవలో దరఖాస్తులు చేసుకొని డబ్బులు చెల్లిస్తే పనిచేస్తానని చెప్పడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. కొంతకాలం ఫీల్డ్ ఎంక్వరీ పేరుతో డబ్బులు వసూళ్లు చేసి కాలయాపన, మరికొన్ని రోజులు కుటుంబ సభ్యులు రావాలని, పలు రకాల కారణాలతో ఆఫీసు చుట్టు తిప్పుకోవడం పరిపాటిగా మారింది. చివరకు అప్లికేషన్ రిజక్టు అయిందని తెలుసుకున్న బాధితులు ఇదేంటని ప్రశ్నిస్తే తామేమి బాధ్యులం కాదని పై అధికారి రిజక్టు చేసాడని సాకులు చెప్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అన్ని పత్రాలతో మీసేవలో దరఖాస్తులు చేసుకున్న వాటిని సైతం రిజక్ట్ అవుతుండడంతో దరఖాస్తుదారులు ఆసహానానికి గురవుతున్నారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తిరస్కరణ

ధరణిలో భూమి పట్టాకోసం వివిధ రకాల మాడ్యుళ్లలో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించకుండానే తిరస్కరిస్తున్నారని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. కాగా రెవెన్యూ ఆఫీసులో పనిచేసే అధికారి ఒకరు ఫీల్డ్ ఎంక్వరీ పేరుతో వచ్చి డబ్బులు వసూలు చేసుకొనిపోవడం తప్పా, పనిచేయడం లేదని వాపోతున్నారు. అన్ని పత్రాలు జతచేసిన తిరస్కరించడం ఏంటని అడిగితే పై అధికారుల పనేనని తప్పించుకుంటున్నారు.

## మీసేవలో వేలకు వేలు చెల్లించి నష్టపోతున్న బాధితులు

కొందరు అధికారుల నిర్లక్ష్యంతో భూమి పట్టా కోసం మీసేవలలో వేలకు వేలు చెల్లించి నష్టపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణిలో డిజిటల్ సైన్ పెండింగ్ వారసత్వ భూముల తదితర పనుల కోసం వేల చెలిస్తే అప్లికేషన్ రిజక్ట్ చేయడంతో డబ్బులు తిరిగి రావడం లేదని నిట్టూరుస్తున్నారు. ఇదంతా అధికారుల పట్టింపులేని తనంతోనే ప్రజలు తమ సొమ్మును నష్టపోతున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, సమగ్ర దర్యాప్తు చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## రుణమాఫీ కాకపోయినా ఆందోళన వద్దు..

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ధి పొందలేరని వ్యాఖ్యానించారు. "వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోంది" అని తుమ్మల వెల్లడించారు.

## జంతర్ మంతర్ ఢిల్లీ బీసీ ధర్నాలో ఓదెల నాయకులు



ఓదెల) పెద్దపల్లి ఆగస్టు 06

ంఅక్షరం న్యూస్) ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బిసి సంఘ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుల ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు మహాధర్న కార్యక్రమంలో పాల్గొన్న ఓదెల మండలం బిసి సంఘ నాయకులు మార్కా సతీష్ గౌడ్ మల్యాల సంజీవ్గౌడ్ మేల్పుల నాగ సూర్య అభిలాష శ్రీనివాస్ శేషువర్త ఈ పార్లమెంటు సమావేశంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ పెట్టాలని బీసీల అభివృద్ధికి తోడ్పడాలని మహాధర్నా నిర్వహించారు

## న్యాయవాద దంపతులపై దాడిని ఖండించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్

**న్యాయం గురించి పోరాడే న్యాయవాదులపైన జనగామ సిఐ రఘుపతి భౌతిక దాడి**

**సిఐ రఘుపతి సస్పెండ్ చేయాలని న్యాయవాదుల డిమాండ్**




భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.06/ అక్షరం లీగల్ న్యూస్‌బీ జనగామ జిల్లాలో నిన్న ఆగస్టు05న ఒక వృద్ధురాలు అయిన తన క్లైంట్ కి సంబంధించిన ప్లాట్ విషయంలో జనగామ పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన క్లైంట్ కి సంబంధించిన విషయంపై చర్చించే సందర్భంలో సిఐ రఘుపతి, మరియు పోలీసు సిబ్బంది అన్యాయంగా న్యాయవాద దంపతులు గద్దల అమృత రావు కవిత ల పైన దాడి చేయడం జరిగిందని. ఈ దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. వరుసగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులకి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, పోలీస్ అరాచకాల్ని తీవ్రంగా ఖండిస్తుమన్నారు. ఇటువంటివి మళ్లీ పునరావృతమైతే భవిష్యత్తులో తీవ్ర కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎం ఎస్ ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు సాదిక్ పాషా, డి రవికుమార్, నల్లమల్ల ప్రతిభ నిస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి..




మండల పరిషత్ ప్రత్యేక అధికారి సత్యనారాయణ..

ఖమ్మం/ వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి మరువలేనిదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించారని మండల ప్రజా పరిషత్ స్పెషలాఫీసర్ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ వైరా ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు, చింతోజు నాగేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్ కట్ల సురేష్ తాడికొండ రాము తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం సి.పి.ఎస్ బడిలోని విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేస్తూ విద్యార్థులు జయశంకర్ జీవిత చరిత్ర తెలుసుకొని ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి గృహలక్ష్మి, సునీత పుష్ప వైష్ణవి విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు...



మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు, 06( అక్షరం న్యూస్ ):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాల్గొన్న హత్నూర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు రాష్ట్ర సాధన కొరకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ఆయన ఆశయాలకు అనుకూలంగా అడుగుజాడల్లో నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లకొండ సాయిలు లక్ష్మణ్ దుర్గరాజు సువర్ణ నాగమణి అంగన్వాడీ టీచర్ విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయం.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ కుడి కాలువ లాకులు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 30 వేల ఎకరాలు వరి సాగు చేసేందుకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సాగునీటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఉన్నారు. స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు పెట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై సంబరాలు జరుపుకునేందుకు రాష్ట్రస్థాయిలో రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాంతోపాటు వైరా రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అనుసంధానం చేసి నిరంతరం సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 న జరిగే రైతు సంబరాలలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో డి.సి.సి అధ్యక్షులు పూవళ్ల దుర్గాప్రసాద్, టీ.పీ.సీ.సీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, మచ్చ నరసింహారావు, దాసరి దానేలు, మచ్చ బుజ్జి, కోసూరు శ్రీను, పనితి సైదులు, కట్ల నాగరాజు, ధర్నా రాజశేఖర్ ,నంద్రు నాగరాజు మిట్టపల్లి నాగి,బోళ్ల గంగారావు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి. ఆశోక్, బీడీకే రత్నం, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ, మరియు అఖిలపక్షం నాయకులు కంకణాల అర్జున్ రావు మిట్టపల్లి రాఘవరావు, తోట నాగేశ్వరావు, తుళ్లూరు కోటేశ్వరరావు, నియోజకవర్గ రైతులు అఖిల పక్ష రైతు సంఘం నాయకులు రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా కేసులో ఇద్దరికీ కఠిన కారాగారి శిక్ష

**10 సం" కఠినకార గార శిక్ష , లక్ష రూపాయల చొప్పున జరిమానా**




**విధిస్తూ తీర్పు ఇచ్చిన జిల్లా :పాటిల్ వసంత్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.06/ అక్షరం లీగల్ న్యూస్ బీ అక్రమ గంజాయి రవాణా కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎఫ్ఎసి - మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎన్డిపిఎస్ స్పెషల్ జడ్జ్ పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ప్రకారం కూనవరం సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీకాంత్ తన డ్యూటీలో భాగంగా కూనవరం రోడ్డు సిఆర్పి క్యాంపు భద్రాచలం టౌన్ లో మే.29న వాహన తనిఖీ చేస్తుండగా ఓడి%ఐ%-30-ఈ-6570 ట్రాక్టర్ పై ఒరిస్సా కు చెందిన మల్కనగిరి జిల్లా చిత్రకొండ పి.ఎస్.ట్రాక్టర్ డ్రైవర్ రఘునాథ్ ధనంజయత్ మరియు రబీ%శీ%ద్ర కార ట్రాక్టర్లో 485 కేజీల గంజాయి ప్యాకెట్స్ తో,కారు నె%శీ%బరు ఓడి-30-ఈ-4097 కారులో పైలెట్గా కౌసల్య అర్జున్ సింగ్, కౌశల్య నందిని వస్తున్నారు. వారిని ఆపి పరిశీలించగా 485 కేజీలు గల 97 ప్యాకెట్స్ గంజాయి ట్రాక్టర్ లో పట్టుబడినది. వెంటనే పంచనామా చేసి పిఎస్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసుకున్నారు. పైలెట్ కారులో వచ్చిన ఇద్దరూ పారిపోయారు . దర్యాప్తులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో రఘునాథ్ ధన్యాయత్ రబీ%శీ%ద్ర కారా లపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మిగతా ఇద్దరు దొరకగానే సప్లమెంటరీ ఛార్జ్షిట్ ద్వారా వారిని కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. కోర్టులో ముగ్గురి సాక్షులను విచారించిన అనంతరము కేసు పూర్వాపరాలు పరిశీలించి ఇద్దరిపై నేరం ఋజువు కాగా ఇద్దరికీ 10 సంవత్సరాల కఠినకార గార శిక్ష మరియు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం టౌన్ నుండి కోర్టు డ్యూటీ ఆఫీసర్ పి. సి.సుధీర్ , కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్. కే.ఏ.ఘని లు సహకరించారు.

# వైరా ఎమ్మెల్యేను కలిసిన వైరా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి..



ఖమ్మం/ వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

సాధారణ బదిలీలలో భాగంగా వైరా ,ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నవీన జ్యోతి, కళాశాల సిబ్బంది ,ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సహకరించవలసిందిగా ఎమ్మెల్యే కి కళాశాలలో నిర్మాణంలో అసంపూర్ణంగా ఉన్న రెండు తరగతి గదుల నిర్మాణం తొందరగా జరిగేటట్టు చూడవలసిందిగా విన్నవించారు. దీనికి వైరా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# వైరా క్రాంతి కళాశాలలో జయశంకర్ జయంతి



ఖమ్మం/ వైరా ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్, కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ,మలిదశ ఉద్యమాలలో జయశంకర్ కీలకపాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన అనేక పుస్తకాలు రాశారనీ తన ఆస్తిని ,జీవితాన్ని, తెలంగాణ కోసం అంకితం చేశారని ,అధ్యాపకుడిగా, పరిశోధకుడిగా వృత్తిపట్ల నిబద్ధతను చిత్తశుద్ధితో ఎంతోమందికి దిశ నిర్దేశం చేశారని తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలకు, రచనలకు, ఉత్తేజితులయ్యారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత , లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు .

# తల్లాడలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ భారీగా నిలిచిన వర్షపు నీరు..

**దోమలు పరిశుభ్రత నెలకొన్నప్పటికీ పట్టించుకోని అధికారులు..**

**మరుగుదొడ్లను అందుబాటులోకి**

**తేవాలని ప్రజలు వేడుకోలు..**






ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

వర్షం భారీగా కురవడంతో తల్లాడ లోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వర్షపు నీరు నిలిచి ఉంది. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉంది. మండల పరిషత్, గంధాలయం చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉన్నప్పటికీ వాటిని ప్రారదోలే నాదుడు లేక దోమలు వృద్ధి చెందుతున్నాయి. తల్లాడ అధికారులు వీటిని పట్టించుకోవడంలో విఫలం చెందుతున్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో పారిశుద్ధ్యం మెరుగు కోసం ప్రత్యేక పథకాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల్లో ప్రజా మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. కానీ వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో అవి నిర్మాణాలకే పరిమితం అయ్యాయి. మలవిసర్జన నిర్మూలనకు లక్షలాది రూపాయల వ్యయంతో ప్రజా మరుగుదొడ్లను కట్టించారు. పేరుకే కట్టించి ప్రారంభించినప్పటికీ వాటిని మాత్రం వాడుకంలోకి తీసుకురావడం లేదు. తల్లాడలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఇటీవల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురావడం లేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటి తలుపులు తీయకపోవటంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని

ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఆర్టి కాలని వాసుల పక్కా గృహాల మంజూరుకు కృషి చేస్తా

**పోరాట ఫలితమే ఎస్ఆర్టి కాలని నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు**

**సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ శాఖ మౌళికవసతులు కల్పించాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.06/ అక్షరం న్యూస్ : పోరాటాలు, సింగరేణి యాజమాన్యంపై వత్తిడి చేసిన ఫలితంగానే రుద్రంపూర్ ఎస్ఆర్టి కాలని నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు మంజూరయ్యాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎస్ఆర్టి కాలని నిర్వాసితులకు గంగాహుస్సేన్ బస్తి సమీపంలో కేటాయించిన స్థలాల్లో భూమిపూజ నిర్వహించిన అనంతరం కూనంనేని లబ్ధిదారులకు హక్కులు కల్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎస్సార్టీ కాలనీలో నివసించే మాజీ కార్మికులు, మాజీ కార్మికుల కుటుంబాలు, పేదలను సింగరేణి యాజమాన్యం ఖాళీ చేయించి ఇండ్లను కూల్చివేయడంతో ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని పలుమార్లు ఆందోళనలు నిర్వహించి, అధికారులకు వినతులు అందించడంతో గంగాహుస్సేన్ బస్తీలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరికి పక్కా గృహాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ శాఖ మౌళికవసతులు కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సల్మాన్ రాజు, చైపర్సన్ కాపు సీతా లక్ష్మి, కౌన్సిలర్లు అనిల్, బోయిన విజయ్, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 6/అక్ష రంన్యూస్: ఆన్లైన్ మోసాలు రోడ్డు భద్రతపై విద్యార్థినిలు యువత అవగాహన కలిగి అ ప్రమత్తంగా ఉండాలని షీ టీం సభ్యులు జె శ్రీనివాస్ సుప్రజ సూచించారు మంగళవా రం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కా ర్యక్రమాన్నిఏర్పాటుచేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టి సేఫ్ సైబర్ క్రైమ్ షీ టీం రోడ్డు భద్రత మరియు నూతన చట్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు వి ద్యార్థులు తమ ఫోన్ లోని ప్లే స్టోర్ నుండి టి సేఫ్ ఇన్స్టాల్ చేసుకోవాలని ప్రయాణ సమయంలో ఆపదలో ఉన్నప్పుడు దీనిని వినియోగించుకోవచ్చనీ సూచించారు అ లాగే షీ టీం నెంబర్ 8712686094 సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 19 30 అత్య వసర సమయంలో 100 108 181 నెంబ ర్లను కూడా వాడుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

# జయశంకర్ సారు కు నివాళి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 6: మండలంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురం యుగేందర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జయశంకర్ సా రు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో శ్రీనివాస రావు, శ్రీకాంత్, మహేందర్, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఘనంగా దిరిశాల శ్రీకాంత్ 30వ వర్ధంతి వేడుకలు..






ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ దివంగత నేత దిరిశాల శ్రీకాంత్ 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ స్తూపానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం శ్రీకాంత్ తో పాటు తన తండ్రి దిరిశాల భద్రయ్య అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. శ్రీకాంత్ మరణించి 30 ఏళ్లు గడిచినప్పటికీ ఆయన వర్ధంతి వేడుకలను గ్రామస్తులు మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు నరసింహారావు పూనాటి సత్యమయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు గోగుల రాఘవ, కోసూరు వెంకటేశ్వర్లు లోకల్ కేవీ, రెంటపల్లి మరియన్న, షేక్ నాగుల మీరా, పిన్ని హరీష్, రాగం తంబి, సురేష్,

లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని దారపోశారు ఆచార్య జయశంకర్ సార్



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ కు ఘన నివాళి

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.06/ అక్షరం న్యూస్బీ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జీవితాన్ని దారపోసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని రాష్ట్ర నాయకులు కోడూరు ప్రకాష్ ,చారుగుండ్ల రమేష్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం కేంద్ర కార్యాలయం విద్యుత్ కార్మిక భవన్ లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనదని, వారి స్ఫూర్తి మరిచిపోలేనిదని, సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానమని, జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ' అని నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోడూరు ప్రకాష్ ,చారుగుండ్ల రమేష్ ,కరెంటు రావు , ఎస్పీడీసీఎల్ నాయకులు తొట్ల విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...

**ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో వీటిని సహించం..**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

షాద్ నగర్ పట్టణ పోలీసులు ఒక చోరీ కేసులో దళిత మహిళ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి శిక్షించిన.. అంశంపై అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం స్పందించారు. కేసు పూర్వపరాలు తెలుసుకొని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, దళిత కుటుంబానికి అండగా ఉండాలని డిప్యూటీ

సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడారు. సీఎం చెప్పిన వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత పోలీసు సిబ్బంది, అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నత అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఒక సీఐ సహా ఆరుగురు సిబ్బందిని వెను వెంటనే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో షా ద్ నగర్ వంటి సంఘటనలను సహించేది లేదని డిప్యూటీ

సీఎం పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు.



ఈ ఘటనలో బాధిత కుటుంబానికి వైద్య సహాయంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పరంగా అన్ని విధాల అండగా నిలుస్తామని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారుల ద్వారా బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసు ఉన్నత అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

# అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం .. పని సుదర్శన్

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 06(అక్షరం న్యూస్)

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి అని

అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పని సుదర్శన్ ముదిరాజ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండల అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ మారం తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమే. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవర్గస్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016 లోని షెడ్యూల్ 'ఈ' ను హైకోర్టు కొట్టు వేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏబిసిడి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ఖమ్మంలో ఎంపీపీ,జెడ్పిటిసిల...పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమం...







**ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సన్మానించిన జడ్పీ చైర్మన్ ...**

ఖమ్మం /తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు జరిగిన ఎంపీపీ,జడ్పీటీసీల పాలకవర్గ పదవీ విడ్కోలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడారు ముందుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ను పూలమాలతో శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో చైర్మన్ గా తమ విధులను బాధ్యతాయుతంగానూ, సమర్ధవంతంగానూ నిర్వహించారని, సభ కార్యక్రమాలు నిర్వహించడంలో తనదైన ముద్ర వేసుకున్నారని ప్రతి ఒక్కరికి సంనయనంతో సమాధానం చెప్తూ, ఆయా మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలని పాలక వర్గానికి సూచనలు చేస్తూ సభను హుందాగా నడిపే వారిని ఇటువంటి సౌమ్య స్వభావి మా పదవి కాలంలో చైర్మన్ గా ఉండడం మాకెంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన చైర్మెన్ యెక్క ఔనిత్యాన్ని కొనియాడారు..అనంతరం చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ జిల్లాని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సహకరించిన ప్రతి ఒక్క జడ్పిటిసి, ఎంపీపీలకు జిల్లా పరిషత్ కార్యాలయం తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని పని చేసే వారికి పదవే అవసరం లేదని ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలు తీర్చుకుంటూ ప్రజాక్షేత్రంలో ఉండటమే ప్రధానమైన పదవిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రజా సంక్షేమలోనూ,ప్రగతిలోనూ పాలి భాగస్వాములు కావాలని మునపుటికంటే రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన ప్రతినిధులకు సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు,జిల్లా పరిషత్ సీఈఓ,ఎంపీపీలు, జడ్పీటీసీలు,ఆయా శాఖల అధికారులులి,తదితరులు పాల్గొన్నారు....

# ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సోదరునికి అండగా ఉంటాలి

**-నియోజకవర్గంలో అత్యధిక యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు చేయాలిలిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

జ్యోతి నగర్ ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

-రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యం లో బాగంగా మంగళవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రామగుండం నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు.

-ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ

-రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఉన్నా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్న అభ్యర్థులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలి

- అభ్యర్థులు ఆగస్టు 10నుండి సెప్టెంబర్ 10 వరకు జరగనున్న యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గన్ని అత్యధిక సభ్యత్వాలు చేసి రాష్ట్రం లోనే మొదటి స్థానం లో నిలిచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు



# గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి..

**ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల**



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు మరియు ప్రగతిపై సమీక్షించారు. హైద్రాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యాపేట ఎంట్రీ వద్ద ఫై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంబించాలని, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల ప్రగతి, ఖమ్మం %-% దేవరపల్లి ధమ్సలాపూరం వద్ద ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా %చీనాూ×% కి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా ధమ్సలాపూరం ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ ల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను

కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మంలో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు, కావున సర్విస్ రోడ్డులను సత్వరమే మంజూరుచేయాలని కోరారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం %-% కురవి రోడ్డు, ఖమ్మం %-% కోదాడ రోడ్డు పురోగతిపై సమీక్ష చేసారు. నెహ్రూ నగర్ %-% కొత్తగూడం జాతీయ రహదారి, టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని శ్రీమతి దాసరి హరిచందన తెలియజేశారు. చిల్లకల్లు (హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి) క్రాస్ రోడ్డు నుండి బోనకల్లు, వైరా, తల్లాడ నుండి కొత్తగూడం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎనలేని కృషి చేశారని అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్, ప్రసాద్ రావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. తొలిదశ నుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటస్ఫూర్తిని కొనియాడారు.కు గుర్తుండిపోయేలా తన సంకల్పబలంతో నిర్విరామంగా అలుపెరుగని పోరు సాగిస్తూ..స్వరాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచి అందరి హృదయాల్లో చెదరని ముద్ర వేశారని అన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏవో అక్తరూనీసాబేగం,సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం , మినిస్ట్రీయల్ స్టాఫ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని దారపోశారు ఆచార్య జయశంకర్ సార్

**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ కు ఘన నివాళి**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.06/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జీవితాన్ని దారపోసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని రాష్ట్ర నాయకులు కోడూరు ప్రకాష్ ,చారుగుండ్ల రమేష్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం కేంద్ర కార్యాలయం విద్యుత్ కార్మిక భవన్ లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనదని, వారి స్ఫూర్తి మరిచిపోలేనిదని, సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానమని, జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ' అని నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోడూరు ప్రకాష్ ,చారుగుండ్ల రమేష్ ,కరెంటు రావు , ఎస్పీడీసీఎల్ నాయకులు తొట్ల విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకురాలు సుష్మ స్వరాజ్..

**- బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారత రాజకీయ వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా, అందరి మన్ననలు పొందిన కేంద్ర మాజీ మంత్రి పద్మ విభూషణ్‌శ్రీమతి సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా రామగుండం బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి ఘన నివాళుల అర్పించారు. గోదావరిఖనిమార్కండేయ కాలనీలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమము లో మంగళవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిస్వార్థ సేవకురాలు సుష్మా స్వరాజ్ గారని అన్నారు. ఆమె ఎప్పుడూ సీనియర్లు, పెద్దల పట్ల గౌరవంగా ఉండేవారని, అత్యంత స్నేహపూర్వక నేతల్లో ఒకరని అన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమగా, ఆప్యాయంగా చూసుకునే వారు' అని పేర్కొన్నారు ...తెలంగాణ రాష్ట్ర ఎర్పాటులో కీలక బూమిక పోసించి తెలంగాణ ప్రాంతానికి చిన్నమ్మగా పెరుగాంచారని అన్నారు...పార్లమెంట్ సబ్యులందరిని ఏకం చేసి వారి గలాన్ని పార్లమెంట్ లో వినిపించి అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పెట్టడంలో సుస్మాస్వరాజ్ గారు కీలక పాత్రపోసించారని అన్నారు.

తెలంగాణ ప్రాంత ప్రజలు వారు చేసిన కృషిని మరిచిపోరని అన్నారు. వారు అందించిన స్పూర్తితోటి వారి ఆశయాలకి అనుగునంగా బారతీయజనతా పార్టీ కార్యకర్తలుగా ముందుకు సాగుతాం అన్నారు...ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,జనగామ మండల ఇంచార్జ్ కోమల మహేష్,అంకారపు భరత్,ఇరుగురాల శివకుమార్,అందే రాజుకుమార్,పంగ రవి,సుధీర్,విశ్వనాద్,కుమ్మరి తిరుపతి,నవీన్ తదితరులు పాల్గోన్నారు...

## తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 6 అక్షరం న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో గౌరవ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ జయశంకర్ సార్ 1934 లో జన్మించడం జరిగింది అని 1952 ముల్కీ ఉద్యమం 1962 తెలంగాణ తొలిదశ ఉద్యమం మరియు 2002 సంవత్సరంలో మలిదశ ఉద్యమంలో పాల్గొని తన యొక్క మేధాశక్తితో ఎంతోమంది మేధావులుగా తయారు చేసినటువంటి గొప్ప వ్యక్తి అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గాను సేవలందించడం జరిగిందని తెలంగాణకు జరుగుతున్న అవమానలను పుస్తక రూపంలో రచించి తెలంగాణ మేధో సామాజిక వర్గాన్ని చైతన్యులను చేయడానికి తనవంతు పాత్ర పోషించి తెలంగాణ ఏర్పడడానికి ముఖ్యపాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మ శాంతి చేకూరాలని అన్నారు అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి కౌన్సిలర్లు మరియు కుల సంఘాల నాయకులతో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్, కుల సంఘాల నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఈటీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సురేందర్.





**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 06 అక్షరం న్యూస్ :** వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఎన్నిక వేయడం జరిగింది రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు ఎన్నికల పరిశీలకులుగా ఏ.సురేష్ కే.శ్రీనివాస్ వ్యవహరించారు నూతన జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ వేల్పుల సురేందర్ ఎఎస్ పీడీ జడ్పీ ఉన్నత పాఠశాల అప్పన్నపేట ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేష్ పీఈటీ జడ్పీహెచ్ఎస్ తెలుకుంట ఉపాధ్యక్షులుగా ఎం. సమ్మయ్య సదయ్య వి.శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా ఎండి. జావిద్ టి.ప్రణయ్ జె.శ్రీవిష్ణు ఆర్థిక కార్యదర్శి సిహెచ్. శైలజ పిడి కార్యవర్గ సభ్యులుగా టి.సౌజన్య బి. కుమారస్వామి పి.కవిత ఎన్నికయ్యారు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో సంఘం బలోపేతం కోసం వ్యాయమ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## పురుగుమందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 06(అక్షరం న్యూస్):** అప్పుల బాధ భరించలేక మద్యానికి బానిసై పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ మడక గ్రామానికి చెందిన వ్యక్తి మృతి స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మడక గ్రామానికి చెందిన నేదురు రాజ కొమురయ్య 51 సంవత్సరం గత కొన్ని ఏళ్లు గా టైర్ పంచారు నడుపుతూ జీవిస్తున్నాడు పంచర్ షాప్ సరిగా నడవకపోవడం అదేవిధంగా కుమారుడు వివాహానికి చేసిన అప్పులు తీరకపోవడం ఆర్థిక పరిస్థితులు బాగా లేక మద్యానికి బానిసై జీవిత పై విరక్తి చెంది ఆగస్టు 4న ఉదయం 9 గంటలకు ఇంటిలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించుండగా మంగళవారం ఉదయం ఏడు గంటలకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడని మృతుడి భార్య దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు

# హామీలకే పరిమితమైన పాకాల హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం



**- పాకాల ఎరుపై బ్రిడ్జి నిర్మాణం ఏమైంది..?**
**- ఒకరు హామి ఇస్తే, ఇంకోక్కరు బ్రిడ్జి మంజూరు అన్నారు...**
**- పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి...**
**- రాంపురం, మద్దివంచ పంచాయతీ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలి...**
**- విమల్ కుమార్ జైన్ బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి,గుండెబోయిన నాగమణి మహిళ మోర్చా జిల్లా జిల్లా అధ్యక్షురాలు...**

**మహబూబాబాద్/గార్ల/ఆగష్టు6/అక్షరం న్యూస్:** పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీజేపీ ఆధ్వర్యంలో పాకాల ఎరుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యదర్శి విమల్ కూమార్ జైన్,జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్,మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి మాట్లాడుతూ, గత దశాబ్ద కాలం నుంచి రాంపురం,మద్దివంచ గ్రామాల ప్రజలు గార్ల మండల కేంద్రానికి రావాలంటే రవాణ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోన్ని సందర్భాలలో ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి .గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాకాల ఎరుపై బ్రిడ్జి నిర్మాణం చేయుటకు నిధులు కేటాయించామని,నాటి ఇల్లందు శాసన సభ్యురాలు బాణోత్ హరిప్రియ ప్రచారం చేసుకోవటం జరిగింది. పాకాల ఎరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని నాటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి,టిఆర్ఎస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ప్రస్తుత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కూడా పాకాల ఎరును స్వయంగా సందర్శించి పాకాల ఎరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని టిఆర్ఎస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఒక వేళ టిఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపడుతాం అని హామీ ఇవ్వడం జరిగిందని,నేడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది,ధనసరి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అయిన సందర్భంగా నాడు కాంగ్రెస్ పార్టీ చేసిన ఆందోళనలను గూర్తిస్తూ, వెంటనే పాకాల ఎరుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాంపురం మద్దివంచ గ్రామాల ప్రజలకు రావాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను, మండలకార్యదర్శి గుగులోతు దేవా, హరి నాయక్,మండల, గిరిజన మోర్చ అధ్యక్షులు వీర్యా నాయక్, ఆజ్మీర రాము, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని వ్యాపార మెడికల్ హబ్‌గా మారుస్తా...










**- ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

**జ్యోతి నగర్ ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నగరాన్ని వ్యాపార హబ్ , మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. డివిజన్ కి రూ 5.00 లక్షలు చొప్పున స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు రూ 80.00 లక్షలతో పదహారు డివిజన్ లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రమేష్ నగర్ సెంటర్ లో మంగళవారం ఆయన శిలా ఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు శ్రీధర్ బాబు , భట్టి విక్రమార్క సహకారంతో నగర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతున్నాయని అన్నారు. రామగుండం నగరంలో రూ 100 కోట్ల పై చిలుకు నిధులతో పనులు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. ఉపాధి కరువై వలస పోయిన వారందరూ తిరిగివచ్చేలా నగరానికి పూర్వ వైభవం తీసుకుబచ్చే%శీ%దుకు ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కార్పొరేటర్లు పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య , ధరణి స్వరూపా జలపతి , ముస్తఫా మహమ్మద్ , మహంకాళి స్వామి , మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛమైన గాలి పీల్చి ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లు పెంచడమే ఏకైక మార్గమని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆయన మొక్కలు నాటారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో పచ్చదనం పెంపొందించాలని అన్నారు. పిల్లలను పెంచినట్టుగానే మొక్కలకు కూడా పేర్లు పెట్టుకొని పోషించాలని అన్నారు. ప్రభుత్వం నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. భవన నిర్మాణ అనుమతి ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా చెట్లు పెంచాలని విధించే నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. స్థలం ఉన్నప్పటికీ మొక్కలు నాటకపోతే ఇంటి యజమానికి జరిమానా విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ , కార్పొరేటర్లు కల్వల శిరీష సంజీవ్. జెట్టి జ్యోతి రమేష్ , పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ , మహంకాళి స్వామి మ్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజన తెగల హక్కులను రక్షించాలి

**- గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను గౌరవించాలి...**
**- ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...**
**- గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవాలు...**
**- భూక్యా హరినాయక్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి...**



**మహబూబాబాద్/గార్ల/ఆగష్టు6/అక్షరం న్యూస్:** ఆదివాసీ, గిరిజన తెగల హక్కులను రక్షించాలని, గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను గౌరవించాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక పేరుమాళ్ళ జగన్నాథ భవనం లో తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బానోత్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు,విద్య,ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు. ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని ఐక్యరాజ్యసమితి 1994 లో చేసిన తీర్మానంలో పేర్కొన్నదని తెలిపారు. భారత దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసి గిరిజన తెగలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఉమ్మడి సామూహిక జీవన విధానం,సంస్కృతి,ఆచారాలు,ఆహారఅలవాట్లపై తీవ్రమైన దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు,చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్లకు పెట్టబెట్టేందుకు 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవంతంగా అడవుల నుండి గెంటివేయబడతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా గలమెత్తాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రత్యక్ష పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వెంకన్న నాయక్,జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ ,శాంతి కుమార్, భూక్యా పుల్ సింగ్, పార్వతి, సాయి కుమార్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పీ అండ్ టీ కాలనీలోని వాటర్ ట్యాంకర్‌లో క్లోరినేషన్ పనులను కార్పొరేటర్ చేయించారు. అంతేకాకుండా బస్తీ దవాఖానా వద్ద ఉన్న ట్యాంక్‌ను క్లోరినేషన్ చేయించి చుట్టుపక్కల పిచ్చిమొక్కలను తొలగించి క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలన్నారు. మన పరిసరాలను బాగా చూసుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, నదిమ్, వార్డు అధికారి ఇమ్రాన్, కాలనీవాసులు కుతుబుద్దిన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం




**శేరిలింగంపల్లి ఆగస్టు 6 అక్షరం ప్రతినిధి :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా హఫీస్ పెట్ డివిజన్ మదీనాగూడ గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద వాలా హరీష్ రావు ఆధ్వర్యంలో జయశంకర్ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు, ఈ సందర్భంగా వాల హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ తన జీవితాన్ని దారబోశరని ఉద్యమ భావజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అని కొని ఆడారు అనంతరం మదీనాగూడ విలేజ్ లోని జిల్లా పరిషత్ గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు తో పాటు బాబు మోహన్ మల్లేష్, జనార్దన్ గౌడ్ ,మల్లేష్ యాదవ్, జాగృతి వేణుగోపాలరావు, కిరణ్ యాదవ్, గణేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుదర్శన్ రావు, నాగభూషణం, శేఖర్ గౌడ్ ,కాజా, జహంగీర్, హనీఫ్ శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీనివాసరావు కలిదిండి రోజా, స్వరూప, రసూల్, కృష్ణారావు, ఆనందరావు, రాజు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇక గ్రామాల్లో సింగరేణి సోలార్ లైటింగ్

**- 81లైట్లు... రూ.24.30 లక్షల నిధులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 06 అక్షరం న్యూస్:** సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు త్వరలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. సింగరేణి ఓసీపీ-1 విస్తరణ ప్రాజెక్టులో భాగంగా 25మార్చ్2021 రోజున సెంటినరీ కాలనీ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. దీనిలో భాగంగా అప్పటి ప్రజాప్రతినిధులు సూచన మేరకు ఓసీపీ-1 యజమాన్యం తరపున రెమిడేషన్ ప్లాన్ కింద సోలార్ లైట్లు కేటాయించారు. రత్నాపూర్ కు 15, పన్నూరుకు 15, నాగపల్లికి 15,జూలపల్లికి 10, ముల్కల పల్లికి 10 చొప్పున, ఇతర ప్రాంతాలలో 16 లైట్లు ఏర్పాటు చేయనున్నారు. 30 వాట్ ల కెపాసిటీ కలిగిన సోలార్ లైట్లను ఏర్పాటు చేస్తారు. 81 లైట్లకు రూ. 24.30 లక్షల నిధులు తో వీటిని ఏర్పాటు చేయనున్నారు. 2 సంవత్సరాల వారంటీతో, పది సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ లైట్లు పనిచేస్తాయి. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్,రేమీడేషన్ ప్లాన్ చైర్మన్ నలజాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కోలాగుర్.కిషన్ ఈ పనులు పరివేక్షిస్తున్నారు. సోలార్ లైట్ లు మంజూర్ పట్ల తాజా మాజీ సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీరావు, అల్లం పద్మా తిరుపతి, కొండవేని ఓదెలు, బొల్లపల్లి శంకర్ హర్షం వెలిబుచ్చారు.

## జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**- బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి ఆగస్టు 6 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప మహనీయులని, ఆయనను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రామచందర్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. తెలంగాణలో విద్యార్థులు చదువుకున్నా సరైన ఉద్యోగాలు లభించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు బీసీ కులగణన చేపడతామని, 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేసింది. కానీ ఇప్పటివరకు ఆ వాగ్దానాలు అమలు చేయబడలేదు. కచ్చితంగా కులగణన చేపట్టి, దామాష పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలి. బీసీలకు రాజకీయ వాటా ఇవ్వాలి. లేకపోతే తెలంగాణలో మరో బీసీ ఉద్యమం రావడం తప్పదు. సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కె. నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, అంబేద్కర్ సంఘం గోపి నగర్ అధ్యక్షులు నరసింహ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించారు.

## ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు పాటించాలి

**-డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్ సుధీర్ గణపతి రావు భైసరే**
**-ఎ.ఎల్.పి గని సందర్శన**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 06 అక్షరం న్యూస్ :** ప్రమాదాలు జరుగకుండ భద్రత చర్యలను తూచా తప్పక పాటించాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ సుధీర్ గణపతి రావు భైసరే అన్నారు.మంగళ వారం ఆయన అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ఆర్.జి రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్ గుప్తా, ఎ.పి.ఎ ఇంచార్జీ జి ఎం కె.నాగేశ్వర రావు పుష్పగుచ్చన్ని అందజేసి స్వాగతం పలికారు. తరువాత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గని లొపలికి వెళ్ళి ఎఫ్. బీ.ఎల్ యంత్రాల పనితీరు, చైర్ లిఫ్ట్ సిస్టమ్, ఫ్యాన్ హౌస్ మొదలగు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని, అందుకోసం భద్రత పరికరాలను తప్పక వాడాలని (ధరించాలని) ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులను నిర్వహించాలని సూచించారు.వారికి ఏ.పీ.ఏ ఇంచార్జీ జీ.ఎం కె.నాగేశ్వర రావు గనిలో చేపడుతున్న భద్రత చర్యల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సీ.హెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం, ఎస్.ఓ.ఎం. కె.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ ఎం.రమేష్ లతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటమే భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి





**- స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**

**శేరిలింగంపల్లి ఆగస్టు 6 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, డీసీ రజినీకాంత్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేసి, మొక్కలు నాటిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్ని అన్నారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయని అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణాల్లో పరిశుభ్రతను పచ్చదనంని పెంచేలా స్వచ్ఛ - పచ్చదనం అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం స్వీకారం చుట్టిందని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందవచ్చు, స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమాన్ని అందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని వారు అన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కేవలం ఐదు రోజులు కార్యక్రమం కాదని ఇది నిరంతరంగా ప్రజలు కొనసాగించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా పచ్చగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, డిఈ విసాలాక్షి, ఏఈ జగదీష్, యుబడీ మేనేజర్ విక్రమ్ చంద్ర, స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగ మల్లిఈశ్వరి ఎలక్ట్రికల్ ఏఈ నిఖిత కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, జి.హెచ్.ఎం.సి అధికారులు, డివిజన్ నాయకులు, గోపనపల్లి గ్రామం వాసులు, సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ ఎమ్ ఎల్ హెచ్ పిలకు బేసిక్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి

**- ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ నరసింహ డిమాండ్**




**నాగర్ కర్నూల్ ఆగష్టు 6(అక్షరం న్యూస్):** నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ( ఎం ఎల్ హెచ్ పి ) గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలలో ప్రజానీకానికి వైద్య సేవలు అందిస్తున్నటువంటి కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహించుకుంటున్నారని, డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళ వారం నాగర్ కర్నూల్ జిల్లా ఎం ఎల్ హెచ్ పి ల జనరల్ బాడీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ అధ్యక్షతన లక్ష్మణాచారి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ విద్యార్హతతో, డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎంఎల్ హెచ్ పి ఉద్యోగులకు కనీస వేతనం రూపాయలు 44000 ఇవ్వవలసి ఉండగా కేవలం 30 వేల జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పని భారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో వారితో పనులు చేయించుకోవడం అన్యాయమని ఆయన అన్నారు. ఈ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఏఐటియుసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ద ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడి శివశంకర్, జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఎం ఎల్ హెచ్ పి ల నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా మారేడు శివశంకర్, అధ్యక్షులుగా టి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా జి కల్పన, ఉపాధ్యక్షురాలుగా పి వరలక్ష్మి, బి శృతి, కార్యదర్శిలుగా ఇ పవన్ కళ్యాణ్, కోశాధికారిగా ఆర్ రాజు నాయక్,కార్యవర్గ సభ్యులుగా జీ జ్యోతి, గోవర్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...





**- సమిష్టి కృషితో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...**
**- పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి...**
**- స్వచ్ఛదనం పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి,సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల సెక్రటరీ డాక్టర్ అలుగు వర్షిణి...**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు6/అక్షరం న్యూస్:** స్వచ్ఛదనం పచ్చదనం ప్రత్యేక అధికారిణి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిణి, బయ్యారం మండలం కొత్తపేట గ్రామం, మహబూబాబాద్ పట్టణం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి గ్రామాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయం సహాయక బృందాలు, వివో లు సంబంధిత పంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న తీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కనాటి నీరు పోశారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.

పాఠశాలలో తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అనే నాటిక ను ప్రదర్శించారు. పిల్లలతో కలిసి ఈ నాటికను తిలకించి వారికి సందేశం ఇచ్చారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామస్థాయిలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, అంతర్గత రోడ్ల అభివృద్ధి గ్రామాలలో ప్రతి ఇంటికి స్వచ్ఛత తో పాటు పచ్చదనం కూడా ఉండే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో గర్భిణీలకు బాలింతలకు, చిన్న పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని, న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు వహించేలా అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ పరిధిలలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రజల ఆరోగ్య సర్వే నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిందని క్షేత్రస్థాయిలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే అందరికీ మంచి ఫలితాలు అందుతాయని ఆమె తెలిపారు.

మహబూబాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహన్ని సందర్శించి పిల్లలతో మాట్లాడారు. పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అందుకు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలో అందించాలని ఆమె ఉపాధ్యాయినీలకు సూచించారు. ఆడపిల్లలు అంటే ఎందులో తక్కువ కాదు అనే విధంగా అన్ని రంగాల్లో విజయం సాధించాలని, ప్రభుత్వం బాలికల విద్య కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలకు తెలిపారు,

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా నిర్వహించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి అలివేలు, జడ్పీ సీఈఓ నర్మదా, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో దైవాధీనం, ఎంపీ ఓ చంద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సింబా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలు




**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 06(అక్షరం న్యూస్):** ఏమన్నా మన దర్శకుడు నంది సంపత్ దాసరి రాజేంద్రన ఇద్దరు కలిసి అడవిలో మొక్కల గురించి అడవి సంపద గురించి సినిమా తీస్తుందట వెళదామాని మండలం నుండి ప్రముఖులు రైతులు మంచి విద్యావేత్తలు మాజీ సర్పంచ్లు కలిసి చిన్ననాటి మిత్రులు వెళ్లి ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో సందడి చేశారు. ఓదెల మండలానికి చెందిన దర్శక నిర్మాతలు ప్రకృతి పరిరక్షణ సందేశంతో రూపొందించిన సింబా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్. వేడుకలు హైదరాబాదు మాదాపూర్ డి కన్వర్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి . జీలకుంట వాసి దాసరి రాజేందర్ రెడ్డి నిర్మాణ భాగస్వామ్యంతో ఓదెల దర్శకుడు సంపత్ నంది మార్గదర్శకత్వంలో రూపొందిన సింబా సినిమా ఈనెల తొమ్మిదో తేదీన థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రి రిలీజ్ వేడుకల్లో రాజకీయ,చలనచిత్ర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొని సందడి చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోశ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దంపతులు ఈ వేడుకలలో పాల్గొనడం చిత్ర కథకు ఎంతో స్ఫూర్తిగా నిలిచింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ అందరి ధ్యేయం కావాలన్నారు. ఈ సంద ర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ.. " మంచి సినిమాలో నాకొక చక్కటి పాత్ర ఇచ్చి నందుకు దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. జగపతిబా బుతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఓ సరికొత్త కథతో తెరకెక్కిన చిత్రమిది. సంపత్ నంది ఈ స్క్రిప్ట్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. జగపతి బాబు వృత్తి నిబద్ధత చూసి ప్రేరణ పొందా" అన్నారు. "అందరికీ కనువిప్పు కలిగేలా.. ఓవైపు వినోదం పంచుతూనే మరోవైపు మంచి సందేశమిచ్చే చిత్రం 'సింబా'. ఇది ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు" అన్నారు దర్శకుడు సంపత్ నంది. సమాజానికి మంచి చేయాలని.. ఏదైనా తిరిగి ఇవ్వాలని ఈ చిత్రం చేశాం. ఈ కథ అందర్నీ ఆలో చింపజేస్తుంది" అన్నారు. జీలకుంట మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమానికి పొడిగింపు గా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ గ్రామం నుండి ప్రారంభించాలని కోరారు. అధ్యంతం ఆసక్తికరం గా వినోద భరితంగా సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓదెల మండల ప్రజలు తమ ప్రాంతానికి చెందినవారు నిర్మించి దర్శకత్వం వహిస్తున్న సింబా సినిమా ముందస్తు విడుదల వేడుకలలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609